విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

శుక్రవారం 20 సెప్టెంబరు 2024 8 పేజీలు

పారదర్శకంగా ఇసుక పంపిణీ

కలెక్టర్ కె.వెట్రిసెల్వి

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో ఆన్ లైన్ ద్వారా ఉచిత ఇసుకను పూర్తి పారదర్శకంగా అందించేందుకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు తెలియజేసారు. ఉచిత ఇసుక విధానంపై ఆన్లైన్ పోర్టల్‌ను అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ ఉచిత ఇసుక కోసం ప్రజలు ఆన్లైన్ లో సులభతరంగా నమోదు

చేసుకొనే ప్రక్రియను క్రమబద్ధమైన రీతిలో రూపొందించినట్టు తెలిపారు. ఇసుక రవాణాకు కేటాయించిన వాహనం ఎక్కువ సమయం స్టాక్ పాయింట్ వద్ద వేచి ఉండకుండా కేటాయించిన సమయానికి లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని, వాహనానికి జి.పీఎస్. విధానం ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలు ద్వారానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఆన్లైన్‌లో దరఖాస్తు ▶మిగతా 2లో..

హాస్యం పండించడంలో దిట్ట 'రేలంగి'

పద్మశ్రీ రేలంగి విగ్రహావిష్కరణలో మంత్రి దుర్గేష్, ఎంపీ పురందేశ్వరి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : సమయ స్ఫూర్తితో హాస్యం పండించడంలో పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య దిట్ట అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. అటువంటి గొప్ప నటుడి విగ్రహావిష్కరణలో పాల్గొనే అదృష్టం తమకు కలిగినందుకు ఆనందంగా ఉందన్నారు. గురువారం స్థానిక గోదావరి గట్టుపై గౌతమి నందనవనం దగ్గర రాజమండ్రి గౌడ శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన హాస్యనట చక్రవర్తి రేలంగి నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రేలంగి కి ముందు తర్వాత ఎందరో నటులు వచ్చినప్పటికీ రేలంగికి గల ఉచ్చారణ, హావభావాలు మరెవరికీ రాలేదని

అన్నారు. మాయాబజార్ సినిమాలో నటనలో సమయ స్ఫూర్తి కొట్టొచ్చినట్లు కన్పిస్తుందన్నారు. జంబలకడిపంబ అనే డైలాగ్ రేలంగి నుంచే వచ్చిందని ఆయన అన్నారు. పద్మశ్రీ పురస్కారం పొందిన తొలి హాస్య నటుడు రేలంగి అని కొనియాడారు. తాడేపల్లి గూడెంలో రేలంగి చిత్రమందిర్ నిర్మించి తన ఉన్నతికి దోహదం చేసిన కెవి రెడ్డి, సి.పుల్లయ్య లాంటి వాళ్ళను ఆహ్వానించి ప్రారంభింపజేయడం ద్వారా కృతజ్ఞత చాటుకున్నారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఎన్టీఆర్, ఏ ఎన్ ఆర్, ఎస్వీఆర్, రేలంగి, సూర్యకాంతం వంటి నటీ నటులను కులాలకు అతీతంగా అందరివాళ్లుగా చూడాలన్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ తన తండ్రి ఎన్టీఆర్‌కు, రేలంగికి అవినాభావ సంబంధం ఉందన్నారు. ఎన్టీఆర్ ని రేలంగి బావ అనిఆప్యాయంగా పిలిచేవారని, ఆయన హాస్య చతురత అద్వితీయమని గుర్తుచేసుకున్నారు. సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ హాస్య నటుడిగా ఎందరినో నవ్వించి, చరిత్రలో నిల్చిపోయిన పద్మశ్రీ రేలంగి విగ్రహాన్ని గోదావరి గట్టున ఆవిష్కరించు కోవడం ఆనందంగా ఉందన్నారు. పార్టీలకతీతంగా ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ గొప్ప హాస్య నటుడైన రేలంగి ▶మిగతా 2లో..

శశికుమార్‌ను కఠినంగా శిక్షించాలి

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, ఏఐఎస్ఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర -ఏలూరు: స్థానిక అమీనాపేటలోని స్వామి దయానంద సరస్వతి వసతి గృహంలో బాలికలపై లైంగిక దాడికి పాల్పడిన శశి కుమార్‌ను తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య(ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ), ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేశాయి. గురువారం ఏలూరు జిల్లా ఎస్.పి. కె. ప్రతాప శివ కిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా సమితి కార్యదర్శి మన్నవ యామిని మాట్లాడుతూ ఈ వసతి గృహానికి విద్యాశాఖ, శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, బాలల సంరక్షణ శాఖ నుండి ఎటువంటి అనుమతులు లేవని బహిర్గతమైందన్నారు. జిల్లా కేంద్రం, నగరం నడిబొడ్డున ఇంత తతంగం జరుగుతున్నా జిల్లా యంత్రాంగ నిర్లక్ష్య వైఖరి తేటతెల్లమైందని విమర్శిం చారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు జోక్యం

చేసుకొని సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. వసతి గృహం నిర్వహిస్తున్న ఫణిశ్రీ, ఆమె భర్త శశి కుమార్‌ల పై కఠినమైన సెక్షన్లు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేసి కోర్టుకు పంపాలని డిమాండ్ చేశారు. వసతి గృహాన్ని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అందులో ఉంటున్న బాలికల విద్యాభ్యాసానికి, వసతికి ఆటంకాలు లేకుండా విద్యాశాఖ తగు చర్యలు చేపట్టాలన్నారు. మహిళల రక్షణ కోసం పాలకులు ఎన్నో చట్టాలు చేస్తున్నా నిందితులకు కఠిన శిక్షలు పడకపోవటమే దాడులు పెరగటానికి కారణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయిబాబా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. విద్య నేర్పాల్సిన గురువులే కీచకులుగా మారడం దురదృష్టకరం అన్నారు. ప్రభుత్వం ఇకనైనా తక్షణం స్పందించి ఇటువంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం. సాధిక్, స్త్రీ విముక్తి ఘటన జిల్లా నాయకురాలు టి. చిన్ని, పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి ఎస్. మోహన్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర-భీమవరం: పర్యావరణ హిత వాతావరణాన్ని నెలకొల్పేం దుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం విష్ణు కాలేజీ నుండి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైకిల్ ర్యాలీలో కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ▶మిగతా 2లో..

- కూరగాయల కొరతతో వినియోగదారుల ఇబ్బందులు
- రైతులు, వ్యాపారులకు కష్టాలు

కొనేటట్టు లేదు... తినేటట్టు లేదు...

విశాలాంధ్ర-లింగపాలెం: కూరగాయల కొరత ఏర్పడ టంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. అధిక వర్షాల కారణంగా కూరగాయల దిగుబడులు 50 శాతం పైగా తగ్గిపోయాయి. 100 కిలోలు రావలసిన తోటలు 20 నుంచి 30 కిలోలు మాత్రమే దిగుబడులు రావడంతో కాయకూరలకుతీవ్ర కొరత ఏర్పడింది. వీటికి కొరత ఏర్పడడంతో వ్యాపారులు ఒక్కసారిగా ధరలను పెంచేశారు. దీంతో సామాన్యులు కాయకూరలు కొనలేని పరిస్థితి ఏర్పడింది. ఈఏడాది అధిక వర్షాలవల్ల కాయకూరల తోటలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపింది. ఇప్పుడిప్పుడే కాయకూరలు పండించడానికి అలవాటు పడుతున్న రైతులకు ఈ ఏడాది ఎదురైన ప్రతికూల పరిస్థితితో నష్టాల బారిన పడ్డామని ఇది కోలుకోలేని నష్టం అంటూ వీటిని పండి స్తున్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధిక వర్షాలు కారణంగా కాసిన కాయలు సైతం ఎక్కువ రోజులు నిల్వ

ఉండటం లేదు. 24 గంటల నుంచి నిలువ ఉండకపోవడం వల్ల వీటిని కొనుగోలు చేసిన వ్యాపారులు సైతం నష్టాల బారిన పడుతున్నారు. వాతావరణం అనుకూలంగా ఉంటే కోసిన కాయలు 96 గంటల వరకు నిల్వ ఉంటాయని రైతులు, వ్యాపారులు అంటున్నారు. ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు. దీంతో కాయకూరలకు తీవ్ర డిమాండ్ ఏర్పడింది. వంగ, బీర, దోస, ఆనప కాయల ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోవటంతో వినియోగదారులకు ఇవి అందటం లేదు. లింగపాలెం మండలాన్ని కేంద్రంగా చేసుకొని కొన్ని కాయకూరలను హైదరాబాదు, ఖమ్మం తదితర ప్రాంతాల నుంచి వచ్చి వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకు వెళ్లేవారు. ప్రస్తుతం దిగుబడులు లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వ్యాపారులు రావడం లేదు. పదేళ్లకు ముందు ఈ ప్రాంతంలో కాయకూరలు పండించే వారు కాదు. దీంతో చెన్నై కర్ణాటక, మహారాష్ట్ర తదితర ▶మిగతా 3లో..

పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర-తణుకు: ప్రతి కుటుంబం పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి అనుబంధం) జిల్లా అధ్యక్షులు బొల్లాడ నాగ రాజు పేర్కొన్నారు. పట్టణంలో గురువారం స్థానిక సజ్జాపురం వంక సత్యనారాయణ, నాగమణి పిల్లల ఆటల ప్రాంగణం ఆవరణలో

పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాగరాజు మాట్లాడుతూ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకుంటే దేశం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మాజీ అధ్యక్షులు గండి రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు రాసాబత్తుల అనుకుమార్ ,తణుకు పట్టణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కొక్కిరిమెట్టి సత్తిబాబు, కార్యవర్గ సభ్యులు తాడాల వెంకటేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత పనులు

విశాలాంధ్ర-లింగపాలెం: లింగపాలెం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛత పనులు నిర్వహించారు. ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో రత్నకుమార్ ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు చేయించారు. కార్యాలయాన్ని శుభ్రపరిచారు. కార్యాలయ ఆవరణలో ఉన్న చెత్త మొక్కలను తొలగించారు.చెత్తను తీసివేశారు. కార్యాలయంలో కార్యాలయం ఆవరణ అంతటికి బ్లీచింగ్ చల్లారు.

పౌష్టికాహార మాసోత్సవం

విశాలాంధ్ర-ముసునూరు: చెక్కపల్లి అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు, బాలింత లకు, కిశోర బాలికలకు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ యస్.వై నురాని పౌష్టికాహార ఆవశ్యకతను తెలియజేస్తూ, పౌష్టికాహారంలో తృణ ధాన్యాలను కూడా చేర్చుకోవాలని సూచించారు.

ఆహారంలో ఐరన్ శాతం ఉన్న పదార్థా లను తీసుకోవడం వలన రక్తహీనతను అధిగమించవచ్చని తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఏసిడిపిఓ నాగేశ్వరరావు, సూపర్వైజర్ కె.ధనలక్ష్మి, గ్రామ సర్పంచి టి.రాధిక, ఎంపీటీసీ సభ్యురాలు కె. పుష్పావతి, అంగన్వాడి సిబ్బంది, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది,ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

సర్పంచ్ లేక నిధులు కోల్పోతున్నాం

ఎన్నికలు నిర్వహించి గ్రామాభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మా గ్రామానికి సర్పంచ్ లేక ఆర్థిక సంఘం నిధులను కోల్పోతున్నాం. తమ గ్రామానికి ఎన్నికలు జరిపించి సర్పంచ్ లను ఏర్పాటు చేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని టిడిపి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ను ఏలూరు పార్లమెంట్ యువత సెక్రటరీ నల్లూరి గోపికృష్ణ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు, నారా లోకేష్ ను ఉండవల్లిలో గోపికృష్ణ

మర్యాదపూర్వకంగా కలుసుకొని, తనది ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం గవరవరం గ్రామపంచాయతీ పరిధి చొప్పరమన్నగూడెం అని , మండలంలో అన్ని గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరిగాయని, తమ గ్రామ పంచాయతీ గవరవరం పరిధిలో గవరవరం, చొప్పరమన్నగూడెం, గ్రామాలను వైసీపీ ప్రభుత్వంలో విభజించారని, కానీ ఎన్నికలు జరగలేదని, తమ గ్రామాలకు ఎన్నికలు జరగక, ఆర్థిక సంఘం నిధులు కోల్పోతున్నామని,తమ ఊరి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కార్యాలయ ఇంచార్జ్ రైల్వే కోడూరు శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ ను కూడా కలిసి , ఎన్నికలు జరిపించాలని వినతిపత్రం అందజేసినట్లు గోపికృష్ణ తెలిపారు.

పరిరక్షణకు కృషి

(1వ పేజీ తరువాయి)

భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. తొలుత సైకిల్ ర్యాలీని భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజ నేయులు జెండా ఊపి ప్రారంభించారు. సైకిల్ ర్యాలీ కార్యక్రమం విష్ణు కాలేజీ మెయిన్ గేట్ నుండి బివి రాజు సర్కిల్ వరకు ప్లకార్డులు చేత పట్టుకుని, పర్యావరణం పై స్లొగన్స్ ఇస్తూ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సైకిల్ వాడడం వలన వాహనాల కాలుష్య నియంత్ర ణతో పాటు,వ్యక్తిగత దేహదారుడ్యానికి ఉపయోగపడుతుందన్నారు. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోగలుగుతామన్నారు. అప్పుడే సమాజం ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ముఖ్యంగా విద్యార్థులు సైకిల్ తొక్కడం అలవర్చుకోవాలని, చిన్న చిన్న దూరాలకు సైకిల్ పై వెళ్లడం చాలా మంచిదని ఈ సందర్భంగా హితవు పలికారు. ఎస్.పి. ఆద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ విద్యార్థులు, యువత చిన్నతనం నుండే మంచి అలవాట్లు నేర్చుకోవాలని, తద్వారా ఆరోగ్యవంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోగలమన్నారు. సైకిల్ తొక్కడం వల్ల మంచి ఆరోగ్యం, శరీర సౌష్టవం చేకూరుతాయని,కనీసం రోజుకి అరగంట పాటు సైకిల్ తొక్కాలని ఈ సందర్భంగా తెలిపారు. చెత్తను వేసేముందు ఒక్క క్షణం ఆలోచన చేయాలని, పరిసరాల్లో డస్ట్ బిన్ లేనప్పుడు వాటిని జేబులో, మహిళలు పర్సులో పెట్టుకుని డస్ట్ బిన్ వున్న ప్రాంతంలో మాత్రమే వేయాలని సూచించారు. భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ఎవరికి వారు బాధ్యత వహించాలన్నారు. ఉండి శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ కనీసం రోజుకి 20 నిమిషాలు సైక్లింగ్ చేస్తే ఎంతో మంచిదని, పర్యావరణానికి కూడా హితం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి. వి.భీమారావు, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నోడల్ అధికారి మరియు జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి.వి.నాగేశ్వరరావు, భీమవరం డిఎస్పి ఆర్.జి జై సూర్య,విష్ణు కాలేజ్ ప్రిన్సిపాల్ ఐ. ఆర్.కృష్ణంరాజు, డైరెక్టర్ పి.శ్రీనివాసరాజు, డీఈవో జి.నాగమణి, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గణపతి రావు, భీమవరం తహసిల్దార్ ఆర్.రాంబాబు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

దిట్ట రేలంగి

(1వ పేజీ తరువాయి)

విగ్రహావిష్కరణలో పాల్గొనే అదృష్టం కలిగినందుకు ఆనందంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు మాట్లాడుతూ గౌడ శెట్టిబలిజ సంఘం నేతలు వచ్చి విగ్రహ ఏర్పాటుకోసం అడిగిన వెంటనే కలెక్టర్ దృష్టికి తేవడం, ఆమె నాలుగు రోజుల్లోనే అనుమతి చ్చారని వివరించారు. గౌడ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు రెడ్డి రాజు, గౌరవ అధ్యక్షుడు బుడ్డిగ శ్రీనివాస్, కన్వీనర్స్ గెద్దాడ హరిబాబు, మార్గాని చంటిబాబు, కోశాధికారి కొండేటి భీమారావు, కో కన్వీనర్ అత్తిలి రాజు తదితరులు స్వాగతం పలికారు. అతిధులను సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. విగ్రహ రూపశిల్పి రాజకుమార్ వడయార్ ని సత్కరించారు. మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు, మాజీ ఎంపీలు ఉండవల్లి అరుణ కుమార్, మార్గాని భరత్ రామ్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, వైఎస్ఆర్సిపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక దంపతులు, జనసేన సిటీ ఇంచార్జి అత్తి సత్యనారాయణ, పంతం కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక పంపిణీ

(1వ పేజీ తరువాయి)

చేసుకునేలా పోర్టల్ రూపొందించినట్టు తెలిపారు. ఉచిత ఇసుక సరఫరాపై వినియోగదారుల నుండి అభిప్రాయం తీసుకుంటామని, వారి సూచనలను కూడా పరిగణనలోనికి తీసుకుంటా మన్నారు.

ఇసుక సరఫరాలో అక్రమాలు జరగకుండా అవసరమైన ప్రతీ వ్యక్తికి ఉచిత ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్,ఆర్డీఓలు ఎన్ .ఎస్.కె. ఖాజావలి, కె. అద్దయ్య, రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్. శాంతకుమారి, డిపిఓ తూతిక శ్రీనివాస విశ్వనాధ్, గనుల శాఖ డిడి రవికుమార్ ప్రభృతులు పాల్గొన్నారు.

భీమవరంలో బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం

విశాలాంధ్ర-భీమవరం: భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలో దాని కొత్త కార్యాలయాన్ని ప్రారంభించడాన్ని ప్రకటించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశంలోని టైర్ 2 మరియు టైర్ 3 నగరాల్లో ఇన్సూరెన్స్ వ్యాప్తిని పెంచడం మరియు మన పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే లక్ష్యంగా కలిగి ఉంది. బజాజ్ అలియంజ్ తన నైపుణ్యంతో భీమవరం ప్రజలకు వినూత్న ప్రోడక్టులు మరియు పరిష్కారాలను మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి అమితేష్ ఆనంద్ చెప్పారు. వినియోగదారుల అవసరాలను అవాంతరాలు లేకుండా తీర్చడానికి టెక్నాలజీతో కూడిన విస్తృత శ్రేణి సేవలను కంపెనీ అందిస్తుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ఉనికిని మరింత బలోపేతం చేయడానికి, ఈ ప్రాంతంలో దాని కస్టమర్లకు సేవలు అందించడానికి ఈ కొత్త కార్యాలయం ఒక వ్యూహాత్మక హబ్‌గా ఉపయోగపడుతుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం లోని టౌన్ హాల్ రోడ్డు దరి మూడోవ అంతస్తు డోర్ నం-23-4-70/3 లో ఏర్పాటు చేశామని. నగరంలోని ప్రజలు ఇన్సూరెన్స్ అవసరాలకు తమ కార్యాలయాన్ని పని వేళలో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు

జిల్లా పరిషత్‌లో 'స్వచ్ఛతా హి సేవ

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లా పరిషత్ కార్యాలయంలో గురువారం 'స్వచ్ఛత హి సేవ 2024' కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ పాల్గొని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ మనతో పాటు మన ఇంటిని

మన గ్రామాలను, జిల్లాలను, రాష్ట్రలను పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయించాలని అలా చేసిన నాడే మన గ్రామం నుంచి రాష్ట్రం వరకు పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్‌ను సాధించగలవారమని అందుకు మనం అందరం ముందు అడుగు వేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారతదేశంలో మొదటి స్థానంలో ఉండేలా కృషిచేయాలనీ పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో జడ్పీ సీఈవో కె.ఎస్.ఎస్.సుబ్బారావు,జడ్పీ డిప్యూటీ సీఈవో ఎస్.నిర్మల జ్యోతి, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

లబ్దిదారుల వివరాలు నమోదు

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో 2014 - 2019లో ఇల్లు నిర్మించుకొని బిల్లులు రాని లబ్ధిదారుల వివరాలను గురువారం సర్వే చేసి ప్రత్యేక యాప్లో మ్యాపింగ్ నమోదు కార్యక్రమానికి నారాయణపురం గ్రామం నుంచి శ్రీకారం చుట్టారు. ఉంగుటూరు మండలంలో

795 లబ్ధిదారులు గతంలో ఇల్లు నిర్మించుకున్నారు. వారందరికీ ప్రస్తుత పొజిషన్ నిర్ధారించి జియో ట్యాగ్ ఫొటోలను అప్లోడ్ చేస్తున్నామని హౌసింగ్ అధికారులు తెలిపారు. ప్రభుత్వ విధి విధానాల మేరకు వారందరికీ త్వరలో ఇల్లు నిర్మించుకున్న వారికి బిల్లులు రానున్నాయని ఉంగుటూరు మండల హౌసింగ్ ఏఈ సురేష్ బాబు తెలిపారు. ఉంగుటూరు మండలం నారాయణపురం గ్రామంలో సచివాలయం ఉద్యోగులు ఇల్లు నిర్మించుకొని బిల్లులు రాని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మ్యాపింగ్ నమోదు కార్యక్రమాల్లో నమోదు చేస్తున్నారు. నమోదు కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు విద్యాశాఖ భారీ విరాళం

విశాలాంధ్ర -భీమవరం: విద్యాశాఖ సమాజాన్ని విద్యతో ముందుకు నడిపించడంతోపాటు ఆపద సమయంలో వెన్నుదన్నుగా నిలవడం ముదావహమని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వ

ర్యంలో ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉప విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు ద్వారా సేకరించిన రూ.8,53,768 డిమాండ్ డ్రాఫ్టును కలెక్టర్ చదలవాడ నాగరాణిని క్యాంపు కార్యాలయంలో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి జి.నాగమణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున విరాళం అందజేయడం అభినందనీయ మన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి నాగమణి మాట్లాడుతూ ఈ మొత్తం విరాళం కూడా విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, విద్యార్థులు స్వచ్ఛందంగా సహాయం చేశారని తెలిపారు.

తెలంగాణ మద్యం పట్టివేత

విశాలాంధ్ర-కుక్కునూరు : కుక్కునూరు మండలం అల్లిగూడెంలో ఓ వ్యక్తి ఇంట్లో అక్రమంగా దాచిపెట్టిన తెలంగాణ మద్యాన్ని గురువారం కుక్కునూరు పోలీసులు పట్టుకున్నారు. వడ్డే రాములు తన ఇంట్లో 37 క్వార్టర్ల తెలంగాణ మద్యం అమ్మకానికి దాచి పెట్టాడు. సమాచారం అందుకున్న కుక్కునూరు ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో దాడి చేసి తెలంగాణ మద్యం స్వాధీన పరచుకొని అతనిపై కేసు నమోదు చేశారు.

శ్రీ సత్యసాయి తాగునీటి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-బుట్టాయిగూడెం: మెట్ట ప్రాంత ప్రజల దాహార్తిని తీరుస్తున్న శ్రీ సత్యసాయి గోదావరి మంచినీటి సరఫరా కార్మికుల సమస్యల పరిష్కా

రానికి కృషి చేస్తానని మాజీ డిసిసిబి చైర్మన్,జనసేన నాయకులు కరాటం రాంబాబు అన్నారు. గత ఏడు నెలలుగా జీతాలు రావడంలేదని శ్రీసత్యసాయి మంచినీటి సరఫరా కార్మికులు గురువారం బుట్టాయిగూడెంలోని కరాటం రాంబాబును ఆయన నివాసంలో కలిసి జీతాలు తదితర సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంబంధిత సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు.ఈ కార్యక్రమంలో పోలవరం జనసేన మండల కార్యదర్శి వీర మహిళ మామిడిపల్లి స్వాతి, యూనియన్ అధ్యక్షులు మామిడిపల్లి ప్రసాద్, కార్యదర్శి సతీష్,ట్రెజరీ బాలాజీ, కార్మికులు వీరబాబు, పోశిబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంచితనానికి మరో పేరు వెల్ది రాంబాబు

విశాలాంధ్ర-చాట్రాయి : మంచితనానికి మరో పేరు పోలవరం పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు వెల్ది రాంబాబు అని ఆయన మరణం తీరని లోటు అని సామాజిక చైతన్య వేదిక ఆర్గనైజర్ యివి. శ్రీనివాసరావు కొనియాడారు. చాట్రాయి మండలం మర్లపాలెం గ్రామానికి చెందిన పోలవరం పి ఎస్ సి ఎస్ మాజీ అధ్యక్షులు వెల్ది రాంబాబు గుండెపోటుతో మరణించారు. ఆయన మృతికి సామాజిక చైతన్య వేదిక ఆర్గనైజర్ ఈవీ శ్రీనివాస్ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు కుటుంబంలో పుట్టి పెరిగిన రాంబాబు మృదుస్వభావి అని కొనియాడారు. పిఏసిఎస్అధ్యక్షునిగా రైతు శ్రేయస్సే ధ్యేయంగా పనిచేశారన్నారు. ఆయన అకాల మరణం చాలా బాధాకరమన్నారు. రాజకీయాలకు అతీతంగా రైతు శ్రేయస్సే ధ్యేయంగా ఆయన పని చేశారన్నారు. ఆయన అకాల మరణానికి పిఏసిఎస్ తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు తెలిపారు.

బాల్య వివాహ రహిత పట్టణంగా నూజివీడు

విశాలాంధ్ర- నూజివీడుటౌను: నూజివీడు పట్టణాన్ని బాల్య వివాహ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. శివపార్వతి ఆకాంక్షిం చారు. గురువారం స్థానిక బాలికోన్నత

పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. పోక్సో, ర్యాగింగ్ తదితర చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు బసవరాజు రామకృష్ణ, నందూరి పద్మాంజలి, యువ న్యాయవాది కే జాన్ బాబు, ప్రధానోపాధ్యాయులు కె. సత్యనారాయణ, ఉపాధ్యాయిని లీగల్ వాలంటీర్ ములగలేటి ఉమ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

వాసవి డిగ్రీ కాలేజీలో మెగా జాబ్‌మేళా

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: స్థానిక వాసవి జూనియర్ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో నిరుద్యోగ యువత భారీగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ ఎం.రామకృష్ణ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు కళాశాల విద్యార్థులతోపాటు తాడేపల్లిగూడెం, నిడదవోలు, తణుకు ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువత పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాకు 123 మంది హాజరు కాగా మొదటి విడతలో 23 మంది యువతను ఉద్యోగాలకు ఎంపిక చేసి నియామక పత్రాలను అందించారు. కళాశాలలో నిర్వహించిన ఈ జాబ్‌మేళాలో ఇసోనెక్స్, రిపోర్టెడ్ ఫార్మా కంపెనీ, ఇండో ఎంఐఎం కంపెనీ, ఎన్జీ కంపెనీ, డీఎస్సీ, కొండయ్య సంస్థల నుంచి ప్రతినిధులు వచ్చి నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వి. రమేష్, వినయ్, ఎస్.వై బాలు పాల్గొన్నారు.

రంగస్థల కళాకారులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - కామవరపుకోట : చలనచిత్ర కళాకారుడైన ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రంగస్థల కళాకారుల అవసరాలు గుర్తించి కళాకారులను ఆదుకోవాలని ఏపీ ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా సబ్ కమిటీ కన్వీనర్ టీవీఎన్ రాజు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గౌరవాధ్యక్షులు సీనియర్ బుర్రకథ కళాకారులు సబ్బి కనకారావు గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. రంగస్థల కళాకారులు 20 సంవత్సరాలు వయసు నుండి 60 సంవత్సరాలు దాటినా రంగస్థలంపై అనేక రకాల పాత్రలతో వేలాది ప్రదర్శనలు ఇచ్చి లక్షలాదిమంది ప్రేక్షకులను తమ కళా నైపుణ్యంతో ఉత్సాహపరిచిన రంగస్థలం వృద్ధ కళాకారులు ఆర్థికంగా స్తోమత లేక దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ప్రభుత్వం ఇస్తున్న రూ.4వేలు పెన్షన్ పై ఆధారపడి వచ్చిన పెన్షన్ అనారోగ్యంతో ఉన్న వృద్ధ కళాకారులకు వైద్య ఖర్చులు కూడా చేరడం లేదని తెలిపారు. అనారోగ్యం, అర్ధాకలితో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న రంగస్థల వృద్ధ కళాకారులకు నెలకు రూ.10వేలు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న కళాకారులకు వైద్య సహకారం అందించాలని, రంగస్థలం కళాకారులందరికీ ఉచిత భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కళా ప్రదర్శన ఇస్తున్న కళాబృందాలకు బ్యాంకుల ద్వారా సబ్సిడీతో కూడిన రుణ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

వైద్యులు రాక రోగుల ఇబ్బందులు

విశాలాంధ్ర-లింగపాలెం: గ్రామీణ ప్రాంతాలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న డాక్టర్లు మూడు రోజులుగా చేస్తున్న సమ్మె వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జీవో నెంబర్ 85కు వ్యతిరేకంగా డాక్టర్లు సమ్మె చేస్తున్న సంగతి తెలిసిందే. లింగపాలెం మండలంలోని లింగపాలెం, ధర్మాజీగూడెం, కే. గోకవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న వైద్యులు విధులకు హాజరు కావడం లేదు. మండలంలో అధిక వర్షాలు పడటం వల్ల అనేకమంది వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్నారు. ఆసుపత్రులకు వచ్చే రోగులు డాక్టర్లు లేకపోవడంతో నిరుత్సాహంతో వెనుతిరిగి వెళుతున్నారు. ఆసుపత్రుల్లో ఉన్న సిబ్బంది మందులు ఇస్తున్నప్పటికీ వైద్య పరీక్షలు చేయకపోవ డంతో రోగులు అసంతృప్తి చెందుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు లేకపోవడంతో ప్రైవేటు వైద్యుల వద్దకు వెళుతున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేటు వైద్యులు రోగుల నుంచి అధిక మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు లేకపోవ డం వల్ల గ్రామీణ ప్రాంతంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం రోగులకు ఇబ్బంది కలగకుండా డాక్టర్లు విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నిషేధిత భూముల రికార్డులు పరిశీలన

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలంలో తల్లాపురం, తిమ్మాయిపాలెం గ్రామాలకు సంబంధించి నిషేధిత భూముల రికార్డుల వివరాలను స్పెషల్ కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు. గురువారం ఆయన ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. ఉంగుటూరు మండలంలో తల్లాపురం రెవిన్యూ గ్రామంలో మూడున్నర ఎకరాల నిషేధిత భూములకు సంబంధించి వచ్చిన 11 ఫిర్యాదులు, అక్కపల్లి గోకవరం రెవెన్యూ పరిధిలో తిమ్మయ్యపాలెం గ్రామంలో 39 ఎకరాల 65 సెంట్లు భూములకు సంబంధించి వచ్చిన 32 ఫిర్యాదులు నిమిత్తం స్పెషల్ కలెక్టర్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీ లించారు. ఆయా భూములలో వాస్తవంగా రైతులే ఉన్నారని ఆయన తెలిపారు. రెండు గ్రామాలకు సంబంధించి వీఆర్వోలు శ్రీనివాస రావు, భాస్కరరావు నుండి అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. మార్గదర్శకాల

ప్రకారం నిషేధిత భూముల లావాదేవీల వివరాలను ప్రభుత్వానికి పక్కా సమాచారాన్ని ఇవ్వాలని స్పెషల్ కలెక్టర్ భాస్కర్ తహసీల్దార్ బొడ్డేపల్లి దుర్గాప్రసాద్, వీఆర్వోలకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నిషేధిత భూముల రికార్డులను తహసీల్దార్ కార్యాలయాలకు వెళ్లి విచారణ జరిపి పరిశీలించామన్నారు. అన్ని వివరాలు క్షుణ్ణంగా సేకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామ న్నారు. కార్యక్రమంలో ఉంగుటూరు తహసీల్దార్ బొడ్డేపల్లి దుర్గాప్రసాద్, వీఆర్వోలు ఉన్నారు.

తినేటట్టు లేదు

(1వ పేజీ తరువాయి)

ప్రాంతాల నుంచి దిగుమతులు చేసుకొని విక్రయాలు చేసేవారు. ఈ ప్రాంత రైతులు కాయకూరలను పండించడానికి అలవాటు పడటంతో వీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రావటం లేదు. ఇతర పంటలను పోలిస్తే కాయకూరలను పండించడం వల్ల ఆశాజనకంగా ఉందని అందువల్ల వీటిని పండిస్తున్నట్టు రైతులు తెలిపారు. కొన్ని కాయగూరలు పండించడానికి ఖర్చు ఎక్కువైనా రైతులు వెనకాడటం లేదు. ఉదాహరణకు బెండ పండించాలంటే ఎకరానికి దాదాపు రూ. 30 వేలు విత్తనాలకే ఖర్చవుతుంది.అయినా రైతులు వెనకాడకుండా వీటిని పండిస్తూ వస్తున్నారు. ఈ ఏడాది ఎదురైన పరిస్థితి వల్ల కోలుకోలేని నష్టం జరిగిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ధర ఆశాజనకంగా ఉందనుకుంటే దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి.కాసిన కాయలలో నాణ్యత లేకపోవడం వల్ల పండించిన రైతులు, కొనుగోలు చేసిన వ్యాపారులు నష్టాలు బారిన పడుతున్నారు. నాణ్యమైన కాయకూ రలు దొరకటమే కష్టంగా మారింది. ఎంత డబ్బు ఇచ్చి కొనాలన్నా కాయకూరలే దొరకటం లేదు. కొంతకాలం వరకు ఇదే పరిస్థితి ఉంటుందని రైతులే అంటున్నారు.

ఎస్ఐ నరసింహం మృతి పోలీస్ శాఖకు తీరని లోటు : ఎస్పీ సంతాపం

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఏలూరు సిసియస్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్ఐ (1321) డి.నరసింహా రావు గుండె పోటుతో మృతి

చెందడం ఎంతో బాధాకరమని జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. నరసింహ రావు కుటుంబానికి ప్రభుత్వం నుండి రావాల్సిన రాయితీలు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎస్ఐ నరసింహారావు మృతి వార్త తెలుసుకున్న ఎస్పీ కిషోర్ గురువారం ఏలూరులోని గ్రీన్ సిటీ ప్రాంతంలోని ఆయన స్వగృహానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నరసింహారావు పోలీసు శాఖలో 1985లో ప్రవేశించి సుమారు 40 సంవత్సరాలు సర్వీస్ ను ఏ విధమైన రిమార్కులు లేకుండా ఎంతో నిబద్ధతతో ఉద్యోగ నిర్వహణ చేసి ఎస్ఐగా మృతి చెందడం పోలీసు శాఖకు ఎనలేని లోటని ఎస్పీ కిషోర్ విచారం వ్యక్తం చేశారు. ఎస్పీ వెంట ఇన్చార్జి జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్ఎస్ ఎస్.శేఖర్, ఏలూరు డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ సిహెచ్.మురళీకృష్ణ, ఎస్ఐలు బుద్ధాల శ్రీనివాసరావు, మక్బూల్, బొక్క రాధాకృష్ణ, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బధిరుల దినోత్సవం

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం : స్థానిక సుబ్బారావు పేట భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో అంతర్జాతీయ బధిరుల దినోత్సవం

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సౌజ న్యంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి పెన్సిల్ బాక్సులు, పలకలు, బిస్కెట్స్ చాక్లెట్స్, అందజేసారు. మానవత అధ్యక్షుడు పచ్చ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ బధిరుల దినోత్సవ వేడుకలు మానవత స్వచ్ఛంద సంస్థ ద్వారా నిర్వహించడం చిన్నారులకు బహుమతులు అందజేయడం తమకు ఆనందాన్ని కలిగించిందన్నారు. తమ క్లబ్ తరపున దివ్యాంగుల పిల్లలకు విద్యకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జె రాజేంద్ర మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ నార్మల్ పిల్లతో సమానంగా దివ్యాంగుల పిల్లలను ఆదరించి ప్రోత్సహించాలని తెలిపారు. ప్రత్యేక ఉపాధ్యాయుని ఎం. చంద్ర కుమారి మాట్లాడుతూ చదువుకు వైకల్యం అడ్డం కాదని దివ్యాంగులు చదువుకునేలా ప్రతి ఒక్కరు ప్రోత్సహించి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర ఆంజనేయస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యా యులు, బి. జ్యోతి, అంగన్వాడి టీచర్, సత్యవతి, నాగలక్ష్మి, రత్నకుమారి, దివ్యాంగుల పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు వివాహిత మృతి

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామానికి చెందిన వల్లూరి ధనలక్ష్మి(46) పాముకాటుకు చికిత్స

పొందుతూ గురువారం మృతి చెందింది. ఉంగుటూరు గ్రామంలో ధనలక్ష్మి ఇంటి వద్ద ఇంటిలోకి వెళుతుండగా పాము బుధవారం కరిచింది. దాంతో వెంటనే ఉంగుటూరు మండలం కాగుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ నుంచి ఏలూరు ఆశ్రమ ఆసుపత్రికి కూడా తరలించారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడలో ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా ధనలక్ష్మి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ధనలక్ష్మికి భర్త రాము, ఇద్దరు కుమార్తెలున్నారు.

పౌష్టికాహారంతో రక్త హీనత నిర్మూలన

విశాలాంధ్ర-టి నరసాపురం: బాలికలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్త హీనత నిర్మూలించ వచ్చునని చింతలపూడి ఐసిడిఎస్ పీఓ పి.మాధవి తెలిపారు. పౌష్టికాహార మాసోత్స వంలో భాగంగా అంగన్వాడీ, ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రక్తహీనత, పౌష్టికాహారం, బేటి బచావో బేటీ పఢావో కార్యక్రమాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించి సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు వైద్య సిబ్బంది రక్తశాతం పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ పీఓ మాధవి మాట్లాడుతూ బాల్యం నుంచి ఆకుకూరలు, ఐరన్ కలిగిన పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలన్నారు. తద్వారా రక్త హీనతతో పాటు అనేక అనారోగ్యాలు దూరమవుతాయని అన్నారు. బాల్య వివాహాలు నేరమని, ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడితే స్థానిక అంగన్వాడీ కార్యకర్తలకు ఫిర్యాదు చేయాలని వారు తెలిపారు. బాలికలు గుడ్ టచ్ బాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం. లక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-పాలకోడేరు : పాలకోడేరు మండలం గోరగనమూడి సబ్ స్టేషన్ వద్ద 11 కె.వి కొండేపూడి ఫీడర్, మోగల్లు సబ్ స్టేషన్ లోని వశిష్ఠ ఫీడర్ లైన్ మరమ్మతులు,చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం చేస్తున్నందున శుక్రవారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పెన్నాడ, మోగల్లు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు భీమవరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్ ఖాన్ ఒక ప్రకటనలు తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులందరూ సహకరించాలని కోరారు.

బీజేపీ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ నేతల ఫిర్యాదు

విశాలాంధ్ర- ఏలూరు : బీజేపీ ఎమ్మెల్యే, శివసేన షిండే వర్గం ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీకి గురువారం ఫిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ సత్యేంద్ర బాబు, కైకలూరు నియోజకవర్గ ఇన్చార్జి నోబెల్, దెందులూరు నియోజకవర్గ నాయకులు నరసింహమూర్తి, చింతలపూడి నియోజకవర్గ నాయకులు బోసిరెడ్డి సంకు ప్రసాద్, పెద్దిరెడ్డి సుబ్బారావు, రామసూరి లంక రామ్మోహన్ రావు, ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ, పైడా పోతురాజు, రాటాలు సాదే బాబు, ప్రసాద్, వేల్పూరు వెంకటేశ్వరరావు, దాసరి రాంప్రసాద్, సుంకర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు లభించడంతోపాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి వి.హనుమ అన్నారు. గురువారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 68వ మండల స్థాయి ఉన్నత పాఠశాలల క్రీడా పోటీలను ఎంఈఓ2 జ్యోతి ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ హనుమ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉంటే విద్యతోపాటు, క్రీడల్లో రాణించవచ్చు అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు సాధించాలంటే క్రీడల్లో నైపుణ్యాభివృద్ధిని ప్రదర్శించాలన్నారు. క్రీడలతో పాటు, యోగా నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ,మండల కోఆర్డినేటర్ ఎ. ఈశ్వర్, మండలంలోని అన్ని పాఠశాలల పీడీలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టి సారించాలి

సీనియర్ సిటిజన్ ఫోరం

విశాలాంధ్ర -భీమవరం: పట్టణంలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా తదితరాంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీనియర్ సిటిజన్ ఫోరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రా రెడ్డికి విజ్ఞప్తి చేసింది. మున్సిపల్ కమిషనర్గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ను ఫోరం సభ్యులు గురువారం కలిసి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం వారు పట్టణం లోని పలు సమస్యలపై కమిషనర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీల్లో పేరుకుపోతున్న చెత్తా చెదారం తొలగించాలని, రోడ్లు తుడిచిన సందర్భంలో ఆ చెత్తను అక్కడికక్కడే తగల పెడుతున్నారని పర్యావరణానికి చేటు తెస్తున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పైప్ లైన్లు రిపేర్ సందర్భంగా పడిన గోతులను పూడ్చాలని, విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలు, పశువులను నిరోధించాలని వారు విజ్ఞప్తి చేశారు. మలేరియా, డెంగీ, చికెన్ గున్యా వంటివి ప్రబలకుండా దోమల మందు స్ప్రే చేయాలని, వ్యాపార సంస్థలు, బ్యాంకులు సెల్లార్ లలోనే పార్కింగ్ చేసుకునేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫోరం అధ్యక్షులు నల్లం వెంకట కృష్ణనాగేశ్వర రావు, ప్రొఫెసర్ మట్లపూడి సత్యనారాయణ, బోణం పాండురంగారావు, తాళ్ళపూడి గాంధీ, పెన్మెత్స రామకృష్ణరాజు, దిరిశాల సత్యనారాయణమూర్తి, డాక్టర్ కట్రెడ్డి సత్యనారాయణ, మలిశెట్టి సాయిబాబ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-మండవల్లి: ప్రభుత్వ ఆసుపత్రిని కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోజుకి ఎంతమంది పేషెంట్లు వస్తున్నారు, నెలకు ఎన్ని ప్రసూతిలు జరుగుతున్నాయని వైద్య సిబ్బందిని అడగగా ప్రతిరోజు 120 మంది పైగా ఓపి వస్తున్నారని నెలకి ప్రసూతి లు రెండు మాత్రమే జరుగుతున్నాయని చెప్పగానే కామినేని శ్రీనివాస్ వైద్యుల పట్ల అసంతృప్తి చెందారు. విజయవాడ వరద బాధితులకు తమ వంతుగా ఆర్థిక సహాయం అందించా లని కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ పిలుపునివ్వగా భైరవపట్నం గ్రామానికి చెందిన బిజెపి నాయకులు చాపరాల దుర్గాప్రసాద్, తెలుగుదేశం నాయకులు సజ్జ సురేష్ బాబు(బాబి) లక్ష రూపాయలు, పసలపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు గన్నమనేని సుధాకర్ బాబు(నాని) లక్ష రూపాయలు, లింగాల గ్రామానికి చెందిన ఎన్డీఏ నాయకుల దగ్గర నుంచి బోయిడి సురేష్ బాబు సేకరించిన విరాళం 1,25, 000 రూపాయలు,మండవల్లి మండలం ద్వారా మండల మహిళా సభ్యులు వారి నుంచి సేకరించిన విరాళం రూ.79,999 గన్నవరం గ్రామానికి చెందిన ఎన్డీఏ నాయ కుల దగ్గర నుంచి కునపురెడ్డి కోటేశ్వరరావు సేకరించిన విరాళం 28,000 వేల రూపాయలు, విజయవాడ వరదబాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి డాక్టర్ కామినేని శ్రీనివాస్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,గుడివాడ చిట్టిబాబు, సజ్జ సురేష్ బాబు(బాబి),సమయం ఏసుబాబు, నారగాని వెంకట నాగేశ్వరరావు, పసలపూడి నాని, గుడివాడ బాలాజీ, ముళ్ళపూడి సత్తిబాబు, డాక్టర్ సుదాబత్తుల విజయ్ కుమార్, ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెదవేగి మండలంలో మెక్సికో బృందం పర్యటన

విశాలాంధ్ర-పెదవేగి: రాష్ట్రంలో అమలవు తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు చాలా స్పూర్తిగా ఉన్నాయని, మా దేశంలో కూడా రసాయన రహిత వ్యవసాయం అనుసరిస్తున్నా ఇక్కడ ఎన్నో కొత్త విషయాలు నేర్చుకొన్నామని, మా దేశంలో కూడా ఇలాంటి పద్ధతులు అవలంబిస్తామని మెక్సికో ప్రభుత్వ ఏరియా డైరెక్టర్ డియాజ్ మరియా నేటివిటీ స్పష్టం చేశారు. తమ మూడు రోజుల పర్యటనలో భాగంగా మెక్సికో ప్రతినిధి బృందం గురు వారం తొలుత పెదవేగి మండలం లోని లక్ష్మీపురం లో చక్రపాణి అనే రైతు పొలం సందర్శించింది. గత 7 ఏళ్లుగా ప్రకృతి వ్యవసాయ విధానాలు అనుసరిస్తున్న చక్రపాణి తన 11 ఎకరాల విస్తీర్ణంలో పండి స్తున్న వక్క ,మిరియాలు, ఆయిల్ పాంతో బిర్యానీ ఆకు, అల్లం, గిరిజన రకపు పసుపు,నల్ల పసుపు, దాల్చిన చెక్క తదితర పంటలను పరిశీలించి రైతు అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా సమావేశమైన రైతులను ఉద్దేశించి ఏరియా డైరెక్టర్ మాట్లాడుతూ రైతుల అనుభవం తమకు ఎంతో ఉపయోగపడిందని అన్నారు. ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలలో తమకు స్వర్గంలో ఉన్న భావన కలిగిందని సంతోషం వెలిబుచ్చారు. అనంతరం కామవరపు కోట మండలం లోని తాటికల పూడి గ్రామంలో గూడూరు వెంకట శివ రాంప్రసాద్ వ్యవసాయ క్షేత్రాన్ని బృందం సందర్శించింది. ఆ క్షేత్రంలో రైతు నేల, నీరు, మొక్కల పరిరక్షణ కోసం అనుసరిస్తున్న వేర్వేరు యాజమాన్య పద్ధతులను బృంద సభ్యులు అడిగి తెలుసుకొన్నారు. ప్రధానంగా కొబ్బరి, కాఫీ, వక్క,అరటి, జాపత్రి రకాలతో వేసిన అయిదు అంతస్తుల నమూనాను బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. అనం తరం ద్వారకా తిరుమల మండలం లోని గుండుగొలనుగుంట గ్రామంలో పర్యటించి బయో ఇన్పుట్ దుకాణం, వరి కాంపాక్ట్ బ్లాకులను పరిశీలించడంతో పాటు మహిళా సంఘాల ప్రతినిధులతో ముచ్చటిం చారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ అధికారులు అరుణ,స్మిత జకోబ్,సురేష్, మధు ప్రీతి, సరోజ, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాతారావు, మం డల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి లకుపతి తదితరులు బృందం వెంట పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘాల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లాలో నూతన చేనేత సహకార సంఘాల ఏర్పాటుకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా చేనేత, జౌళి శాఖాధికారి ఎస్. రఘునంద ఒక ప్రకటనలో తెలిపారు.చేనేత వృత్తి చేస్తూ వ్యక్తిగతంగా, మాస్టర్ వీవర్స్ కింద పని చేస్తున్న చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని, ఈ మేరకు కొత్తగా చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేసుకొనుటకు దరఖాస్తులు కోరుతున్నామన్నారు. చేనేత కార్మికులు ప్రభుత్వం అందించే రాయితీలు పొందేందుకు చేనేత సహకార సంఘాలు ఏర్పాటు అయి ఉండాలన్నారు. చేనేత సహకార సంఘాలు ఏర్పాటుకు దరఖాస్తులను జిల్లా చేనేత, జౌళి శాఖాధికారి కార్యాలయం, ఆప్కో షో రూమ్ పైన, సర్. సి.ఆర్.రెడ్డి కళాశాల ఎదురుగా, టి.టి.డి., కల్యాణ మండపం వద్ద, ఏలూరు-534007 చిరునామాకు పంపించాలని రఘునంద కోరారు.

కాలువల పటిష్టతకు చర్యలు

విశాలాంధ్ర - కలిదిండి: పంట కాలువలు, మురుగు డ్రైనేజీలు పటిష్టతకు చర్యలు చేపట్ట బోతు న్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డులో కలిదిండి మండల రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు మేల్కొనకపోతే రాబోవు రోజుల్లో ముంపు తప్పదని అన్నారు. కృష్ణాజిల్లా నుంచి కైకలూరు నియోజకవర్గం ఏలూరు జిల్లాలో కలపడం వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. మేజర్ డ్రైన్లు, మురుగు డ్రైనేజీల కాలువ గట్లు ఆక్రమణలకు గురికావడంతో కనీసం కాల్వ గట్టు గుండా వెళ్లే మార్గం లేదన్నారు. కాలువలలో గుర్రపు డెక్క కిక్కిస, తూడు పేరుకుపోయి నీటిపారుదలకు ఆటంకం కలిగిస్తున్నాయన్నారు. వరద నీరు 15 వేలు క్యూసెక్కులకు 6 వేలు క్యూసెక్కులు మాత్రమే ఉప్పుటేరు నుంచి సముద్రంలో కలుస్తుందని ఉప్పుటేరు ప్రక్షాళన జరగాలని అన్నారు. కాలువలు బాగు చేసుకుంటే మంచినీరు, సాగునీరు ఆటంకం ఉండదు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు పోకల జోగిరాజు, బిజెపి మండల అధ్యక్షుడు నంబూరి విజయ నరసింహారాజు (బాండు రాజు), రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్ పాసుల పంపిణీ

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు దాత సహకారంతో గురువారం హైస్కూల్లో తాడేపల్లిగూడెం ఆర్టీసీ డిపో ఆధ్వ ర్యంలో 130 మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను అంద జేశారు. దాత పేరిచర్ల రాంబాబుకు ఆర్టీసీ సంస్థ అధికారులు నాయ కులు మెమోంటో అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిడమర్రు ఎస్ఐ ఎన్.వీరప్రసాద్, గ్రామ సర్పంచ్ పొట్లూరి ఉమామహేశ్వరరావు, మానవత సంస్థ డైరెక్టర్ కాకర్ల వినాయక్, ఇంటిచంటి, పతివాడ తమ్మయ్య ప్రధానోపాధ్యాయులు బి.రాజేశ్వరి, ప్రజాప్రతి నిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

SIR C R REDDY COLLEGE OF ENGINEERING
Vatluru, Eluru-534007, W.G.Dist., Phone : 08812 - 230840, 230565
(Approved by AICTE)

B.TECH SPOT ADMISSION:- 2024 -25

Few seats are vacant in the following branchs after final phase counselling of APEAPCET-2024

CSE, CSE(CYBER SECURITY), CSE(CAD), ECE, EEE, IT,MECH & CIVIL

Institute SPOT ADMISSIONS will be held on .20.09.2024 (Friday) at 10:00 AM. Interested candidates may attend with all original certificates.Tution fee Rs.54,200/-. The eligibility and admission will be as per the APSCHE guidelines.

sd/-
Principal

స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్‌కు కృషి చేయాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : స్థానిక నగర పంచాయతీ పరిధిలో 'స్వచ్ఛత హీ సేవ-2024' కార్యక్రమంను చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక పంచాయతీ సిబ్బందితో కలిసి సుమారు వందమందితో స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అలమండ చలమయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పరిశుభ్రతకై కొంత సమయాన్ని కేటాయించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్ ఆర్ అనూష లక్ష్మీ, టిపిఓ జెడి ఆనంద్ కుమార్, సానిటరీ సెక్రటరీలు, మెప్మా టిఎంసి సాయి, పంచాయతీ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రణవికి ఎమ్మెల్యే ఆశీర్వాదం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఆచపురం గ్రామంలోని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకట్రాజు (గబ్బర్ సింగ్) కుమార్తె ఓణీల వేడుకకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు. చిరంజీవి సోనిక ప్రణవిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే సత్యానందరావు, జి హరీష్ ఎంపీ, అమలా పురం. ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ ఇంచార్జి బండారు శ్రీనివాస్, గాదిరాజు ప్రసాద్ రాజు, ధరణాల రామకృష్ణ, గుత్తుల పట్టాభి, చిలువూరి పాల్గొన్నారు.

కాట్రేనికోన మాజీ సర్పంచ్ మోకా మృతి

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన మాజీ సర్పంచ్ మోకా చక్రధరరావు గురువారం స్వగృహంలో మృతి చెందారు. ఆయనకు నలుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. సుమారు 11 సంవత్సరాల పాటు కాట్రేనికోన సర్పంచ్‌గా సేవలు అందించారు. గత కొంతకాలంగా అయన అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. చక్రధరరావు మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు.

వానరాల ఆకలి తీర్చిన లోవరాజు

విశాలాంధ్ర - పిఠాపురం : వానరాలని (కోతులు) మనం అడవుల్లో, తోటల్లో, పంట పొలాల్లో చూసేవాళ్ళం కానీ నేడు అవి జాతీహదారిపై దర్శనమిస్తున్నాయి. మొన్న ఎగువ వదిలిన ఏలేరు రిజర్వాయర్ అవుట్ ఫ్లో నీటితో పంట పొలాలన్ని నీటితో పూర్తిగా మునిగిపోవడంతో ఏమి తోచని స్థితిలో వానరాలన్ని రోడ్డుపైకి వచ్చేసి ఆహారం కోసం ఎదురుచూస్తున్నాయి. కొన్ని వానరాలను (కోతులు) గుర్తు తెలియని వాహనాలు గుద్దడంతో అవి మృత్యువాత పడుతున్నాయి. ఈ సమయంలో చేబ్రోలు జాతీయ రహదారిపై వెళుతున్న బహుజన్ సమాజ్ పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఖండవల్లి లోవరాజు వాటిని చూసి చలించిన హృదయంతో వాటి ఆకలి తీర్చేందుకు ముందుకు వచ్చారు. లోవరాజు నాగమణి దంపతులు మనవరాలు చిన్నారి రీతుశ్రీతో కలిసి వానరాలకు అరటి పళ్ళు పెట్టి వాటి ఆకలి తీర్చారు. ఆహారం కోసం ఎంతగానో ఎదురుచూస్తున్న వానరాలు ఆ అరటి పండ్లను ఒక్కసారిగా తినడంతో లోవరాజు తన ఆనందానికి అవధులు లేవని తెలిపారు. మూగ జీవాల ఆకలి తీర్చినందుకు చాలా ఆనందంగా వుందని, ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మూగ జీవాల ఆకలి తీర్చేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ వానరాలు ఆకలి తీర్చేందుకు ముందుకు వచ్చిన రెడ్డి, వీరబాబులకు లోవరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఏలేరు ముంపు నివారణకు చర్యలు చేపట్టండి

విశాలాంధ్ర - గండేపల్లి : అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని నీటిపారుదల శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఎం వెంకటేశ్వరరావుని కలిసి ఏలేరు వరద ముంపు నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని వరదలు వచ్చిన తీరు ప్రజల ఇబ్బందుల డాక్యుమెంటరీని వారికి చూపించారు. ఇర్రిపాక నుంచి ముక్కొల్లు వరకు ఏలేరు వరదలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని భారీగా ఆస్తి నష్టం పంట నష్టం జరుగుతుందని దీనికి రక్షణ చర్యలుగా చేపట్టాలని ముఖ్యంగా ప్రొటెక్షన్ వాల్స్ నిర్మించేందుకు నిధులు సమకూర్చి పనులు ప్రారంభించాలని కోరారు. మరిన్ని వరదలు వస్తున్నాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని దీనిపై ప్రభుత్వం ఇరిగేషన్ శాఖ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోరారు.

కార్మికుడికి రూ.4 లక్షల ఆర్థిక సాయం

విశాలాంధ్ర - పెదపూడి : బిక్కవోలు మండలం ఇల్లపల్లి సాయి తేజ రైస్ మిల్లులో ప్రమాదవశాత్తు గాయపడిన అనుసూరి శ్రీకాంత్‌కి వైద్య చికిత్స నిమిత్తం యాజమాన్యం రూ.4 లక్షల ఆర్థిక సాయం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్‌డిపి నేతలు పాల్గొన్నారు.

రొయ్యల అక్రమ చెరువులను తొలగించాలని నిరసన

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు దీవిలో అంతర్వేది నుంచి కరవ వరకు తీరం వెంబడి ఉన్న అక్రమ రొయ్యల చెరువులను తొలగించి, ఆక్వా సేద్యంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జిటి)ఇచ్చిన తీర్పును తక్షణమే అమలు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సఖినేటిపల్లి మండలం అంతర్వేది దేవస్థానము నుంచి కేశవదాసుపాలెం వరకు బాధిత ప్రజలతో కలిసి ప్రజా సంఘాల నాయకులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆక్వా చెరువుల అక్రమ సాగుతో తీర ప్రాంత గ్రామాలలో నీరు కలుషితమై ప్రజలు రోగాల భారిన పడడంతో కేశవదాసు పాలెంకి చెందిన ఎన్ఆర్ఐ ఎనుముల వెంకటపతి రాజా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసి ఈ అక్రమ రొయ్యల చెరువులను తొలగించాలని ఆదేశించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ అధికారులు ఈ అక్రమ రొయ్యల చెరువులను తొలగించకుండా తాత్సారం చేస్తున్నారు. జిల్లా పరిధిలో ఉన్న ఆక్వా చెరువులను తక్షణమే తొలగించాలని, 200 మీటర్ల నుండి 2000 మీటర్ల వరకు గల చెరువులను కోస్టల్ ఆక్వా కల్చర్ అథారిటీ చట్టం ప్రకారము అనుమతి లేని చెరువులను తొలగించాలని అన్నారు. ఎన్జిటి తీర్పును ప్రజా ప్రతినిధులు అమలయ్యే విధంగా కృషి చేసి పర్యావరణాన్ని కాపాడాలి అన్నారు. లేనిపక్షంలో భారీ ఎత్తున ఉద్యమానికి సిద్ధం కావాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. అంతర్వేది దేవస్థానం సర్పంచ్ కొండా జానుబాబు, సిపిఐ రాజోలు నియోజకవర్గం కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు ముత్యాల శ్రీనివాసరావు, సరెళ్ళ విజయ ప్రసాద్, నల్లి ప్రసాద్, తాడి సహదేవ్, యడ్ల రవి, తోటే ప్రతాప్ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్రంలో గ్రామాలకు మహర్దశ

విశాలాంధ్ర - కాకినాడ : పవన్ చొరవతో గ్రామాలకు మహర్దశ రాష్ట్రంలో అధికారాలు, నిధులు లేక కుప్పకూలిన పంచాయతీరాజ్ వ్యవస్థకు జవసత్వాలు నింపే దిశగా కృషి చేస్తున్న ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో ఆర్థిక సంఘ నిధులు విడుదల కానున్నాయని రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పంచాయతీరాజ్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను గత ప్రభుత్వం సరిగా సద్వినియోగం చేయలేదన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం పంచాయతీలను బ్లాక్ లిస్టులో పెట్టడమే కాక ఆర్థిక సంఘ నిధులను నిలుపుదల చేసిందని అన్నారు. పవన్ కళ్యాణ్ చొరవతో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను మొదటి విడతగా రూ.989 కోట్లు విడుదల చేస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యత :సత్యనారాయణ

విశాలాంధ్ర - కాకినాడ : దేశాన్ని పరిశుభ్రంగా ఉంచితే..భారతమాతకు సేవ చేసినట్లేనని కాకినాడ నగరపాలక సంస్థ మేనేజర్ కె సత్యనారాయణ అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా మూడో రోజు గురువారం కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో పనిచేసే వివిధ విభాగాల ఉద్యోగులు, సిబ్బంది, సచివాలయాల సిబ్బంది నగరంలో ర్యాలీలు చేశారు. మహాత్మా గాంధీ కేవలం భారత దేశ స్వాతంత్ర్యాన్నే కాకుండా స్వచ్ఛత, అభివృద్ధి కూడా ఆకాంక్షించారని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలంటూ నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.కాకినాడ నగరాన్ని స్వచ్ఛంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామంటూ ప్రతిజ్ఞ చేశారు. ప్రజలకు పారిశుధ్యంపై అవగాహన కల్పించేలా ర్యాలీ చేశారు.

ది జాంపేట కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి.,
హెడ్ ఆఫీస్ : జాంపేట, రాజమహేంద్రవరం.

టెండర్ ప్రకటన

డోర్ నెం: 17-8-1, ఉడతావారి వీధి, ధవళేశ్వరంలో గల మా బ్రాంచి భవనములోని మొదటి మరియు రెండవ అంతస్థులలో, ఒక్కొక్క అంతస్థులో సుమారు 2200 చ॥అ॥ విస్తీర్ణము మేరకు మాచే ఇవ్వబడు ప్లాన్, స్పెసిఫికేషన్ల ప్రకారము విడివిడిగ ఏ అంతస్తుకు ఆ అంతస్తు కట్టుబడి నిమిత్తం టెండర్లు కోరబడుచున్నవి. మీ సీల్డు టెండర్లను డోర్ నెం: 28-28-34, జాంపేట, రాజమహేంద్రవరంలోని మా హెడ్డాఫీసు నందు ది 05-10-2024 సాయంత్రం 4 గం॥లలోపు అందజేయవలెను. టెండర్లలో పాల్గొన్న వారి సమక్షములో ది 07-10-2024 ఉదయం 11.30 గం॥లకు టెండర్లు ఓపెన్ చేయబడును. ఇతర వివరములు మరియు సైట్ పరిశీలన కొరకు హెడ్ ఆఫీసును సంప్రదించగలరు. మా ఫోన్ నెం: 0883-2444083.

రాజమహేంద్రవరం
ది 19-09-2024. ఇన్‌చార్జ్ సెక్రటరీ / సి.ఇ.ఒ

నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి

విశాలాంధ్ర - ముమ్మిడివరం : ముమ్మిడివరం నగర పంచాయతీ కొండాలమ్మ చింత-బాలయోగి తపో ఆశ్రమం ఆర్అండ్‌బి రోడ్డు ఆధునీకరణ పనులను టిడిపి నాయకులు గురువారం పరిశీలించారు. కిలోమీటర్ మేర కోటి రూ.20 లక్షలతో ఆధునీకరిస్తున్న సిమెంట్ రోడ్డు పనులను వారు పరిశీలించారు. ఆ రోడ్డు అధ్వాసంగా మారడంతో ఎంతో కాలంగా ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 18 అడుగుల వెడల్పుతో సిమెంట్ రోడ్డుగా ఆ రోడ్డును ఆధునికరిస్తున్నారు. రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టరును రోడ్డు నిర్మాణ విషయంలో పూర్తి నాణ్యత ప్రమాణాలు పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో దాట్ల పృథ్వీరాజ్, వేగి రౌతు రాజబాబు, ములపర్తి బాలకృష్ణ, జనిపల్లి సత్యనారాయణ, చిక్కాల అంజి, విళ్ల వీరాస్వామి నాయుడు, రెడ్డి బాలకృష్ణ, కట్టా సత్తిబాబు, దున్నాల నాగమణి, సానబోయిన సోమయ్య, కడలి శ్రీను, గోరంట్ల శ్రీనివాసరాజు లతోపాటు పలువురు ఉన్నారు.

సామర్లకోట పురపాలక సంఘం

ఇంజనీరింగ్ విభాగము

ఆర్.ఓ.సి.నెం.728/2024-ఇ1, తేది : 19-09-2024

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

సామర్లకోట పురపాలక సంఘం జనరల్ నిధులతో **ఇ.సి.వి రూ.9.54 లక్షలతో 6 పనులను** చేయుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిని ఆన్‌లైన్ ద్వారా టెండర్లు కోరబడుచున్నవి.

1	షెడ్యూల్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది	1) ది.19-09-2024 మధ్యాహ్నం గం.3.00ల నుండి
2	టెండర్లు స్వీకరణకు ముగింపు తేది	ది. 23-09-2024 ఉదయం గం.10.30ల వరకు (ఒక పనికి) ది.26-09-2024 ఉదయం గం.10.30ల వరకు (2 పనులకు) ది.04-10-2024 ఉదయం గం.10.30ల వరకు (3 పనులకు)

తదుపరి వివరాల కొరకు **www.eprocurment.gov.in** నందు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ వెబ్‌సైట్ నందు పొందవచ్చును.

కమిషనరు, సామర్లకోట పురపాలక సంఘం

రక్తదాన శిబిరం

విశాలాంధ్ర – అనపర్తి : ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు సోము వీర్రాజు ప్రారంభించారు. గురువారం పొలమూరు శ్రీదేవి ఫంక్షన్ హాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ యువ మోర్చ నాయకత్వంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ శివరామకృష్ణం రాజు, రామవరం, కుతుకులూరు సర్పంచ్లు గిరడా గంగాభవాని, గొల్లు హేమ తులసి, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు రమేష్,రెడ్ క్రాస్ సొసైటీ కార్యదర్శి శివప్రసాద్, అడబాల రామకృష్ణ ,బేతిరెడ్డి ఆదిత్య, ఎన్డిఏ నేతలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర – రాజమహేంద్రవరం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. మండలంలో సీతానగరం గ్రామంలో గల పువ్వాడ సత్యమాంబ మెమోరియల్ ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి స్వామి నాయక్ ఆధ్వర్యంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న ముఖ్యఅతిథిగా క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పిడి సింహాద్రి మాట్లాడుతూ మండలంలో గల ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుంచి 200 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నున్నారన్నారు. దీనిలో వాలీబాల్, బాస్కెట్ బాల్, బ్యాడ్మింటన్, కోకో, కబ్బడి వంటి క్రీడలను నిర్వహించి విజేతలను నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వలవల రాజా, మట్టా వెంకటేశ్వరరావు, కత్తా సత్యనారాయణ, పి డీలు సింహాద్రి రావు, సుబ్రమణ్యం మొదలగు కూటమి పార్టీ నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

పౌష్టికాహార మాసోత్సవాలు

విశాలాంధ్ర –పెరవలి : పెరవలి మండలం కాపవరం ఖండవల్లి గ్రామాల్లో గురువారం పౌష్టికాహార మాసోత్సవాలు ఘనంగా జరిగాయి. కాపవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ సిహెచ్ లక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహార విశిష్టతను తెలియజేశారు. అంగన్వాడీ సెంటర్లలో ఇచ్చే బాలామృతం పిల్లలకు చక్కటి పౌష్టికాహారంగా ఉపయోగపడుతుందని తల్లిపాలతో పాటు బాలమృతాన్ని పౌష్టికాహారంగా పిల్లలకి అందిస్తే వారు చక్కగా ఆరోగ్యంగా ఎదుగుతారని దీనినే తల్లులు అందరు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ ఆరోగ్యశాఖ సిబ్బంది స్థానిక నాయకులు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణపై అవగాహన ఉండాలి : జేసీ

విశాలాంధ్ర – తూర్పుగోదావరి : 2024-25 ఖరీఫ్ సీజన్ ప్యాడి సేకరణపై జిల్లాలో అమలు చేసే విధానం పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్లో సమగ్ర కార్యాచరణ వివరించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. గురువారం జెసి ఛాంబర్లో సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, గత రెండు సీజన్లలో జిల్లాలో ధాన్యం సేకరణ సమయంలో తీసుకున్న నిర్ణయాలను, అమలు చేసిన ప్రణాళికల విషయంలో ఒక స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నామని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో అక్టోబర్ నెలాఖరు నుంచి జిల్లాలో పకడ్బందీగా ధాన్యం సేకరణ చేపట్ట వలసి ఉన్న దృష్ట్యా ఖచ్చితమైన విధి విధానాలు రూపొందించడం, వాటిని నిబద్ధతతో అమలు చేసేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. రైతు సేవా కేంద్రాలు, ఇతర కొనుగోలు కేంద్రాల్లో అవ సరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డి ఎమ్ సివిల్ సప్లై టి.రాధిక, డిఎస్వో పి. విజయ భాస్కర్, రవాణా, లీగల్ మెట్రాలజి, సహకార, రెవెన్యూ , పోలీసు, ఇతర సమన్వయ శాఖల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవలో విద్యార్థులు

విశాలాంధ్ర – రాజమహేంద్రవరం : తూర్పుగోదావరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజమహేంద్రవరం రెడ్ క్రాస్ వలంటీర్లు పాల్గొని భవనం ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తను ఏరివేసి అందంగా తయారు చేశారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ బోను రామకృష్ణ మాట్లాడుతూ పరిసరాల సుచి, శుభ్రత అందరి బాధ్యత అని పరిసరాలు శుభ్రంగా ఉంటేనే మానవ కోటి ఆరోగ్యంగా ఉంటుందని ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉంటూ మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. జూనియర్ కళాశాల వాలంటీర్లను అభినందిస్తూ సొసైటీ ద్వారా అందించే సేవలు గురించి రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ మెంబర్ ఆర్ మహాలక్ష్మి వివరించారు. స్వచ్ఛత హి కార్యక్రమం 2024 లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజమహేంద్ర వరంలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపాల్ ఎస్ వి ఎల్ నరసింహ అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం : నున్న

విశాలాంధ్ర – రాజానగరం : మాజీ సైనికుల సంక్షేమంకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షణీయమని తూర్పుగోదావరి జిల్లా సైనిక జిల్లా విశ్రాంతి చైర్మన్ నున్న మోహన్రావు చౌదరి హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని హౌసింగ్ బోర్డుకి చెందిన ఆయన విశాలాంధ్రతో గురువారం చరవాణిలో మాట్లాడుతూ విశ్రాంతి సైనికులు, యుద్ధ వికలాంగ సైనికులు, యుద్ధ వితంతువులు, విశ్రాంతి సైనిక వితం తువులు, వారిపై ఆధారపడినవారి స్వయం సమృద్ధి, సహాయ, పునరావాసానికై పీడీఎఫ్ ఖాతా నుంచి రూ.3 కోట్ల కార్పస్ నిధితో ఆంధ్రప్రదేశ్ ఎక్స్-సర్వీస్మెన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేపట్టడం శుభతరుణమన్నారు. కేబినెట్ ప్రతిపాదనకు ఏపీ ముఖ్యమంత్రి రూ.10 కోట్లతో కార్పస్ నిధి ఏర్పాటుకు ఆమోదం తెలపడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అలాగే యువగళం హామీని నెరవేర్చిన నారా లోకేష్కి, అదే విధంగా విశ్రాంతి సైనికుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

వేద విద్య నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి

విశాలాంధ్ర – తూర్పుగోదావరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో వేద విద్యలో ఉత్తీర్ణత – పొంది నిరుద్యోగులుగా ఉన్న వారికి నిరుద్యోగ భృతి క్రింద నెల ఒక్కంటికి రూ. 3,000 పొందుటకు ఆశక్తి గల తూర్పు గోదావరి జిల్లాకు చెందిన నిరుద్యోగ వేద పండితులు నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతోందని జిల్లా దేవదాయ అధికారి వి సోమరాజు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వేదవిద్య అభ్యసించి నిరుద్యోగులుగా ఉన్న వేద విద్యార్థులకు నిరుద్యోగ భృతి అందించడం కోసం అర్హుల నుంచి దరఖాస్తులను కోరడం జరిగిందన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులు సమర్పించేందుకు సెప్టెంబర్ 26 చివరి తేదీగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. వేద విద్యలో క్రమాంతం ఆపై కోర్సులు అభ్యసించి ఉత్తీర్ణత పొందిన నిరుద్యోగులు, నిరుద్యోగ భృతిని పొందుటకు వారి దరఖాస్తుతో పాటు వారి యొక్క వేద విద్య సర్టిఫికెట్లు నకలు, ఆధార్ నకలు, ఏ విధమైన ఉద్యోగం చేయుట లేదని స్వీయ వాంగ్మూల (సెల్ఫ్ డిక్లరేషన్) ధృవపత్రం మొదలగునవి వారి దరఖాస్తు తో జతచేసి జిల్లా దేవదాయ శాఖ అధికారి, దేవదాయ ధర్మదాయ శాఖ, రాజమహేంద్రవరం వారి కార్యాలయము 26 సాయంత్రం గం.5.00లలోపు సమర్పించ వలసినదిగా జిల్లా దేవదాయ అధికారి వి.సోమరాజు తెలియచేసినారు. సమాచారం కొరకు 0883-2478375 ఫోన్ నెంబర్ను కార్యాలయ పని వేళల్లో సంప్రదించ వచ్చునని తెలిపారు.

అన్నసమారాధన

విశాలాంధ్ర – రాజానగరం : వినాయక చవితి వేడుకల్లో అన్నసమారాధన కార్యక్రమానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మండల కేంద్రమైన రాజానగరంలోని గాంధీ బొమ్మ కూడలి వద్దనున్న శ్రీ లక్ష్మి గణపతి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన అన్న సమరధన వితరణకు రాజానగరం గ్రామం తో పాటు సమీప గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజర య్యారు. శ్రీ లక్ష్మి గణపతి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అది నుండి అన్న సమారాధన కార్యక్రమానికి పెట్టింది పేరుగా కార్యక్రమాలు ఏర్పాట్లు చేస్తారు. దీనిలో భాగంగా మండలం లోని కానవరం గ్రామానికి చెందిన గాయత్రి విద్యా సంస్థలు, రాజా నగరంలోని దివ్య విద్యాసంస్థలు లకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై వివిధ సేవలందించారు.

ఘనంగా వరసిద్ధి వినాయకుని నిమజ్జనం

విశాలాంధ్ర – కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం పరిధిలోని టేకి గ్రామంలో శ్రీ శిరిడి సాయిబాబా సమీపంలో గల వరసిద్ధి వినాయక విగ్రహమును గురువారం, తీన్మార్ వాయిద్యాలతో, బాణా సంచా కాల్పులతో గ్రామ వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించి, అనంతరం గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. టేకి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా గణపతి మండపాలలో ప్రతిష్టించిన గణనాధుని విగ్రహాలను తొమ్మిది రోజుల విశేష పూజలు అనంతరం వాహనాలపై శోభా యాత్రగా యువకులు ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ, ఉత్సాహంగా వెంట రాగా గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. అంగర పోలీస్లు గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోదావరి నదీ రేవుల వద్ద బందోబస్తు నిర్వహించారు.

విద్యార్థులు అద్భుత ప్రతిభ

విశాలాంధ్ర – గండేపల్లి : గండేపల్లి మండలం మురారి గ్రామంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఇండియా ఫెడరేషన్ మండల స్థాయి ఆటల పోటీల్లో మల్లేపల్లి విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు (పిడి) ఎస్ నవీన్కుమార్ తెలిపారు. మల్లేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి మొత్తం 17 మంది విద్యార్థులు నియోజకవర్గస్థాయికి ఎంపికయ్యారు. పురుషుల విభాగంలో అండర్ 14 కబడ్డీకి 2, ఖోఖోకు 2. అండర్ 17 ఖోఖో 4, కబడ్డీ 6, వాలీబాల్ 1, చెస్ 1 మంది ఎంపికయ్యారు. బాలికల విభాగంలో అండర్ 17 నుంచి ఒకరు ఎంపికైనట్లు తెలిపారు. మండల స్థాయి పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రధానోపాధ్యా యురాలు జి సుధా మాధురి మరియు పాఠశాల ఉపాధ్యా యులు వారిని అభినందించారు.

బాలసుబ్రహ్మణ్యం పాటలంటే ఇష్టం :హనుమాన్

విశాలాంధ్ర – అమలాపురం : తనకు చిన్నప్పటి నుంచి బాలసుబ్ర హ్మణ్యం పాటలంటే ఇష్టం ఆయన పాటలు వింటూ స్కూల్కి వెడుతూ ఆయన రాగాల్ని మనసుల్లో కూనిరాగాలు తీస్తూ పెరిగానని వర్ధమాన గాయకుడు హనుమాన్ అన్నారు. గురువారం అమలాపురం ప్రెస్క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో హనుమాన్ మాట్లాడుతూ తాను అమలాపురం మండలం సమనస తన అమ్మమ్మ గ్రామానికి చెందిన వాడినని తనతండ్రి విహెచ్ తిరుమలరావు రైల్వేలో పనిచేసి రిటైర్ అయ్యారని. అందువల్ల తను ఎక్కువగా విజయవాడ వాతావరణంలో పెరిగినా కోనసీమ జ్ఞాపకాలు మనసులో మెదులుతుంటాయన్నారు. ఒక సాఫ్ట్ వేర్ సంస్థలో మేనేజర్ జాబ్ చేస్తోనే సింగర్గా నిలదొక్కుకున్నానని హనుమాన్ తెలిపారు. తను ఆయా నటుల గొంతును అనుకరిస్తూ సందర్భానుసారం పాటలు పడగలన్నారు. అమలాపురం పట్టణం కొంకాపల్లి ప్రాంతానికి చెందిన వర్ధమాన గాయకుడు చవటపల్లి హనుమాన్ ఇప్పటివరకు తాను సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ గాయకుడిగా తెలుగు, తమిళ్, హిందీ, మలయాళం భాషలలో పాటలు పాడానన్నారు. డాక్టర్ గొలకోటి రంగారావు, ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ, పాత్రికే మిత్రులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా అశోక్

విశాలాంధ్ర - కడప : ఎస్సీ వర్గీకరణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా పివిరావు మాల మహానాడు అధ్యక్షులు పందు అశోక్ నియమించడం పట్ల జిల్లా మాలమహానాడు ట్రెజరీ వార జార్జి రాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కడప మండలంలో అంబేద్కర్ యువజన సేవ సంఘం మండల మాల మహానాడు ఆధ్వర్యంలో సమావేశమై ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి రాష్ట్ర నాయకత్వం పిలుపునందుకు వెళ్తామని వారు తెలిపారు. పురం సత్యప్రసాద్, మోహన అశోక్ కుమార్, కడెం వెంకట రమణ పాల్గొన్నారు.

క్లాత్ బ్యాగుల వాడకంపై అవగాహన

విశాలాంధ్ర - సామర్లకోట : సామ కోట్ రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం దృష్ట్యా ప్లాస్టిక్ బదులు క్లాత్ బ్యాగులు అవగాహన తదితర అంశాలపై సామర్లకోట రైల్వే స్టేషన్‌లో స్టేషన్ మేనేజర్ ఎం రమేష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్లాత్ బ్యాగుల పంపిణీ, రైల్వే ఆవరణలో ప్లాస్టిక్ సీసాలు, కవర్లు తొలగించడం, క్రషింగ్ మెషిన్‌లో నిక్షిప్తం చేసిన ప్లాస్టిక్ బాటిళ్లను ప్లాస్టిక్‌కు బదులు క్లాత్ బ్యాగుల వాడకంపై ప్రయాణికులకు రైల్వే స్టాఫ్‌కు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైల్వే డాక్టర్ చెన్నకేశవరెడ్డి చీఫ్ హెల్త్ ఇన్స్పెక్టర్ కళ్యాణి, చీఫ్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ సంతోష్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కెవి గిరి, చీఫ్ గూడ్స్ సూపర్వైజర్ సత్యనారాయణ, ఆర్పిఎఫ్ ఎస్సై సత్యనారాయణ, చీఫ్ పార్సిల్ సూపర్‌వైజర్ మోహిదీయనే, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శ్రీనివాస్, ఉద్యోగులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన గేట్ సెంటర్‌లో నెలకొల్పిన శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి నవరాత్రులు ముగింపు వేడుకలు గురువారం గానిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వినా యక పెద్ద లడ్డూ రూ.28 వేల కాట్రేనికోనకు చెందిన పిల్లి రాంబాబు వేలం పాటలో పాడు కోగా, చిన్న లడ్డూను 16 వేలకు లింగోలు చిన్న దక్కించుకున్నారు

ఇసుక ర్యాంపుల నిర్వహణపై ప్రజాభిప్రాయ సేకరణ : జేసీ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండలం కేంద్రంలోని అంకంపాలెం గ్రామంలో ఇసుక ర్యాంపుల నిర్వహణపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తము జాయింట్ కలెక్టర్ టి నిశాంతి ఐఏఎస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ టి నిశాంతి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ సందీప్ రెడ్డి మాట్లాడుతూ అంకంపాలెం గ్రామంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఇసుక ర్యాంపు ఏర్పాటు విషయంలో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరాలైనా ఉన్నట్లయితే ఎలాంటి సంకోచం లేకుండా ఈ ప్రజావేదిక ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. ఎడి మైన్స్ సాయిరాం సింగ్ మాట్లాడుతూ అంకంపాలెం ఆత్రేయపురం ఇసుక రీచ్‌లో 9.85 హెక్టార్లలో 98540 క్యూబిక్ మీటర్లలో ఇసుక తవ్వకాలకు సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణకు చేపట్టే చర్యలను వివరించారు. మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కొత్తపేట ఆర్డీఓ జీవీవీ సత్యనారాయణ, జెడ్‌పిటిసి సభ్యులు, బోణం సాయిబాబా, ఎంపిడిఓ నాతి బుజ్జి, గ్రామ సర్పంచ్ ముత్తాబత్తుల రాజు, గ్రామ టిడిపి అధ్యక్షులు, కుడప కృష్ణమూర్తి, మండల నియోజక వర్గ టిడిపి తెలుగు యువత, కరుటూరి రవి పాల్గొన్నారు. ఈ సందర్భముగా గ్రామ సర్పంచ్ ముత్తాబత్తుల రాజు మాట్లాడుతూ గ్రామములో ఇసుక ర్యాంపు ఏర్పాటు చేయుటకు మాకు అభ్యంతరము లేదని, ర్యాంపు అవసరం చాలా ఉందనీ కాని ర్యాంపుకు వచ్చు ఇసుక లారీలు ఇతర వాహనములు తిరుగుట వలన రోడ్లుకు పర్యావరణ కాలుష్యం రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఏటిగట్టు రోడ్లుకు రెండు వైపుల పూర్తి స్థాయిలో గ్రావెల్ ఏర్పాటు చేసి ప్రజలకు, రైతులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడవలసినదిగా కోరియున్నారు. అదే విధంగా స్థానిక జెడ్‌పిటి సభ్యులు, బోణం సాయిబాబా మాట్లాడుతూ అంకంపాలెం, ర్యాలి మధ్యలో గల వంతెన బలహీనముగా ఉన్నదని ఇసుక లారీలు అధిక బరువుతో వెళ్ళుట వలన దెబ్బతినే ప్రమాదము ఉన్నదని వంతెనకు తగు మరమ్మతులు చేయవలసినదిగా కోరియున్నారు. ర్యాంపు నిర్వహణకు ముందే పనులు చేసి ర్యాంపు నిర్వహిస్తామని ప్రజలకు ఎప్పటికప్పుడు పనుల ప్రగతిని తెలియజేస్తామని 98540 క్యూబెక్ మీటర్లు సాధారణ ఇసుక మాత్రము అంకంపాలెం రీచ్ నుండి 2024-1 ఇసుక రీచ్ నుండి త్రవ్వకాలు జరుపబడునని ఎడి మైన్స్ సాయిరాం సింగ్ తెలియజేసారు.

స్వచ్ఛతా హి సేవలో యువత భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర - కాకినాడ : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు.. మన చుట్టు పక్కల ఉన్న పరిసరాల పరిశుభ్రతకూ ప్రాధాన్యమి వ్వాలని, అది అందరి బాధ్యత అని, ముఖ్యంగా యువతకు ఇలాంటి విషయాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి వారిలో అవేర్‌నెస్ కల్పించాలని కాకినాడ నగరపాలక సంస్థ ఈఈ మాధవి, ఎంహెచ్ఓ పృథ్వీచరణ్ అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఉదయం స్థానిక పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వభావ స్వచ్ఛత- సంస్కార స్వచ్ఛత పేరుతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ప్రభుత్వ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్య పనుల నిర్వహణ వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాల లక్ష్యాన్ని, ఈ కార్యక్రమం నిర్వహణ గురించి ఈఈ మాధవి, ఎంహెచ్ఓ పృథ్వీచరణ్ విద్యార్థులకు వివరించారు. పరిసరాల పరిశుభ్రతను పాటిస్తామని, పారిశుధ్య మెరుగుకు కృషి చేస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పీఆర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నగరపాలక కార్యదర్శి ఏసుబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, నగరపాలక సంస్థ అధికారులు పలువురు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : ఇటీవల విజయవాడను వరద ముంచెత్తడంలో తీవ్రంగా నష్టపోయిన వారికి తమ వంతు సాయంగా ఆలమూరు మండలం మూలస్థానం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు దొంగ భాస్కరరావు, లాలం శ్రీనివాస్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.40 వేలు నగదును కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు ఆధ్వర్యంలో సదరు ఖాతాకు జమ చేయడం జరిగింది. భాస్కరరావు, శ్రీనివాస్‌లను అభినందించిన సత్యానందరావు భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేయాలని కోరారు.

విప్లవాత్మక మార్పులకు శ్రీకారం :ఏవో

విశాలాంధ్ర - జగ్గంపేట : డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని వాటిపై అవగాహన పెంచుకోవాలని మండల వ్యవసాయాధికారి రెడ్ల శ్రీరామ్ సూచించారు. జగ్గంపేట మండలం గొల్లలగుంటలో గురువారం పొలంబడి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ ద్వారా ద్రవ రూపంలోను, ఎరువులు, నానో యూరియా, నానో డీఏపీ, పురుగుమందులు పిచికారి చాలా సులభతరమన్నారు. రానున్న రోజుల్లో డ్రోన్లను రైతులకు అందుబాటులోకి తెచ్చేలా కృషి జరుగుతుందని శ్రీరామ్ తెలిపారు. డ్రోన్ ద్వారా ఒక ఎకరం పిచికారి చేయడానికి 6 నుండి 9 నిమిషాలు సమయం పడుతుందని ఒక రోజులో డ్రోన్ కెపాసిటీ బట్టి 50 నుండి 60 ఎకరాలు పిచికారి చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు రఘు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘటితం కావాలి

విశాలాంధ్ర - జగ్గంపేట : పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాడాలని ఏపీ ఆర్సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు పిలుపు నిచ్చారు. అక్టోబర్ 5న కాకినాడ గాంధీభవన్‌లో జరుగు పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య సభ కరపత్రాన్ని జగ్గంపేట మండలం రామవరం రంగ వల్లి నగర్‌లో ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పారి శుధ్య కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సమాజ సంక్షేమం కోసం సేవలందిస్తున్న వారిపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఆరోపించారు. ఏపీ ఆర్సిఎస్ జిల్లా కార్యదర్శి బి రమేష్, ఏఐఎఫ్ టు యు జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, పారిశుద్ధ్య కార్మికుల సమాఖ్య నాయకులు బొచ్చ యేసు, మడికి సత్యం, ఏపీ ఆర్సిఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, పిడిఎస్‌యు(వి) రాష్ట్ర నాయకులు కడితి సతీష్,పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్‌లో అందరూ భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర - సీతానగరం: స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ భారత్‌లో అందరూ భాగస్వామ్యం కావాలని ఎంపీడీవో కె రమేష్ అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞను ఎంపిడిఓ ఆధ్వర్యంలో అధికారులు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నేను పరిశుభ్రంగా ఉండటంతో పాటు పరిసరాల పరిశుభ్రత కోసం కొంత సమయం కేటాయిస్తామన్న శపథం ప్రతీ ఒక్కరూ చేయ్యాల్సి ఉందన్నారు. ప్రతి సంవత్సరంలో 100 గంటలు ప్రతి వారానికి కనీసం 2 గంటల శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలని పిలుపు నిచ్చారు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా పరిశుభ్రత కనిపిస్తుందంటే దానికి కారణం ఆ దేశ ప్రజలు దాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా మాత్రమే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో, పట్టణ ప్రాంతాల్లో 'స్వచ్ఛ ఆంధ్ర మిషన్'తద్వారా' స్వచ్ఛ భారత్ మిషన్' కోసం ప్రచారం కల్పించడం, ప్రజల్లో చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపి ఆర్డీ మూర్తి, వ్యవసాయ శాఖ ఏ ఓ సూర్య రమేష్, ఏ ఓ గోపాల్, ఎన్ ఆర్ జి ఎస్ ఏ పి ఓ నాగ శేష వేణి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : జిల్లాలో డిసెంబర్ 8న జరుగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష (NMMS) కొరకు దరఖాస్తు చేసుకొనుటకు ఆన్లైన్ అప్లికేషనును ప్రభుత్వ పరీక్షల కార్యాలయ వెబ్సైట్ www.bse.ap.gov.in లో చివరి తేదీ సెప్టెంబరు 24 వరకు పొడిగించడమైనదని జిల్లా పాఠశాల విద్యాధికారి కె .వాసుదేవరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రింటెడ్ నామినల్ రోల్ మరియు ఒరిజినల్ ఎస్ బి ఐ కలెక్ట్ రశీదును సంబంధిత జిల్లా విద్యా శాఖాధికారి వారి కార్యాలయంలో సమర్పించుటకు చివరి తేది 27 అని తెలిపారు. పరీక్ష రుసుము ఓ.సీ, బీసీ విద్యార్థులకు రూ.100, యస్.సి. యస్.టి విద్యార్థులకు రూ.50, పూర్తి వివరముల కొరకు ప్రభుత్వ పరీక్షల సంచాలకుల కార్యాలయపు వెబ్ సైటు www.bse.ap.gov.in నందు గానీ లేదా జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో గాని తెలుసుకొనవలసినదిగా కె. వాసుదేవ రావు తెలియజేసియున్నారు.

టాలెంట్ టెస్ట్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - అమలాపురం : ఫిజిక్స్ టాలెంట్ టెస్ట్‌లో అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు కాంగ్రెగుల లిఖిత గోల్డ్ మెడల్, రెండో బహుమతి పోతురాజు గాయత్రి పొందినట్లు కళాశాల కరస్పాండెంట్ కెవిఆర్ నరసింహారావు తెలిపారు. సంస్థ వారు జిల్లా వ్యాప్తంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. బహుమతులు పొందిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ కే మనోహర్ అభినందించారు. కళాశాల ఏవో కె ప్రవీణ్, కె శ్రావణి దిలీప్, వై వరప్రసాద్, కె హేమ విజిత, జాన్ పాల్, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సత్కారం

విశాలాంధ్ర - కరప : కరప నక్క సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు అందుకున్న కరప గ్రామ ఉపాధ్యాయులు చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక కార్యదర్శి చింత నారాయణమూర్తికి గ్రామ మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఘనంగా పౌర సన్మానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మారిశెట్టి శ్రీరామచంద్ర మూర్తి, వీనీల, ఉపాధ్యాయులు సంయుక్తంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు కృష్ణవేణి పి సత్యనారాయణ చింతా నారాయణమూర్తి చేస్తున్న సేవలను కొనియాడారు. జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు పేకెటి దుర్గాప్రసాద్, చంటి, పెద్దిరెడ్డి తాతారావు, చోడపునుడి వెంకటరమణ, రామకృష్ణ, కూనపురెడ్డి వీర్రాజు, పెద్దిరెడ్డికృష్ణ, ప్రసాద్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కిమ్స్‌లో 'స్మార్క్' సమావేశాలు

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం కిమ్స్ వైద్య కళాశాలలో ప్రతి సంవత్సరం మూడు రోజుల పాటు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'దక్షిణ భారత వైద్య విద్యార్థుల వార్షిక ప్రయోగాత్మక అవగాహనా సమ్మేళనం (స్మార్క్)' సమావేశాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కళాశాల భూతపూర్వ డీన్ డా ఏఎస్ కామేశ్వరరావు ముఖ్య అతిథిగా డా ఎంబిఆర్ శర్మ గౌరవ అతిథిగా విచ్చేసారు. ముఖ్య అతిథి మరియు గౌరవ అతిథుల చేతుల మీదుగా దీప ప్రజ్వలన చేసి స్మార్క్ సమావేశాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీన్ డా ఆనంద్ ఆచార్య మాట్లాడుతూ స్మార్క్ సమావేశాలు వైద్య విద్యా రంగంలో ఎంతో ప్రతిష్ఠాత్మకమైనవని, వైద్య విద్యార్థులచే వైద్య విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికై జరుపబడు చున్నాయన్నారు. ముఖ్య అతిథి డా ఏఎస్ కామేశ్వర రావు మాట్లాడుతూ వైద్య వృత్తిలో రాణించడానికి కావలసిన నైపుణ్యాన్ని ఈ స్మార్క్ సమావేశాలు అందిస్తాయని తెలిపారు. గౌరవ అతిథి డా ఎంబిఆర్ శర్మ మాట్లాడుతూ స్మార్క్ వంటి విద్యా విజ్ఞాన కార్యక్రమాలు విద్యార్థులలో చైతన్యాన్ని తీసుకొని వస్తాయన్నారు. ఈ కార్యక్రమాలకు డా ప్రవీణ్ మాస్కను డా ఎంటిఆర్ యూనివర్సిటీ పరిశీలకునిగా నియమించింది. ఈ కార్యక్రమాలలో దక్షిణ భారత దేశంలోని అనేక వైద్య కళాశాలల నండి కూడా షుమారు 1000 మందికి పైగా వైద్య విద్యార్థులు విచ్చేసి అనేక వర్కుషాప్‌లలో పాల్గొన్నారు.

శ్రీనివాస్ సిద్ధాంత వ్యాసానికి ఆమోద ముద్ర

విశాలాంధ్ర - కాకినాడ : నిపుణుల బృందం సిఫారు మేరకు ఏ శ్రీనివాస్ సిద్ధాంత వ్యాసం "లెవెల్ సెట్ సెగ్మెంటేషన్ ఆఫ్ మామోగ్రామ్ ఇమేజస్ యూజింగ్ కుకూ సెర్చ్ బేస్ట్ ఆప్టిమైజేషన్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. ఏ శ్రీనివాస్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగాధిపతి డా బి లీలాకుమారి మరియు కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా వివికెడివి ప్రసాద్ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

భారత ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిన వివేకానంద

విశాలాంధ్ర - రాజానగరం : భారతదేశ ఔన్నత్యాన్ని తన ప్రసంగాలు ద్వారా ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన ఘనుడు స్వామి వివేకానంద అని రాజమహేంద్రవరం రామకృష్ణ మిషన్ కేంద్రం కార్యదర్శి స్వామి పరిజ్ఞానంద అన్నారు. మండలంలోని గైట్ ఇంజనీరింగ్ కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవీఎస్ బాబు అధ్యక్షతన యువ ఇంజనీర్లకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన స్వామి పరిజ్ఞానంద మాట్లాడుతూ చికాగోలో విశ్వమత మహాసభలో స్వామి వివేకానంద ప్రసంగించి 131ఏళ్లు పూర్తయిందన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 27న రాజమహేంద్రవరంలో యువ సమ్మేళనం ఏర్పాటు చేశామన్నారు. భారతదేశ అభివృద్ధి కోసం తపించి తన జీవితాన్నే అర్పించిన గొప్ప మహనీయుడు వివేకానందుడు అని కొనియాడారు. వివేకానంద గొప్ప మేధావనీ తన మాతృదేశ యువత కోసం ఎంతగానో పరితప్పిం చారని చెప్పారు. స్వామి వివేకానందని మించిన దేశభక్తుడు మరొకరు ఉండరన్నారు. తొలుత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. విశ్రాంతి శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వి గోపాల కృష్ణబాబా వివిధ అంశాలపై ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు వివిధ వ్రాత పరీక్ష పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గైట్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, డైరెక్టర్ డాక్టర్ పి ఆర్ కె రాజు, ప్రముఖ న్యాయవాది పి .శ్రీనివాసరావు వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలు సిద్ధం చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : స్వర్ణ ఆంధ్రా ఏ2047 లక్ష్య సాధనకు అనుగుణంగా జిల్లా స్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకుని వాటిని మండల, మునిసిపల్ స్థాయి లో ఆచరణ సాధ్యం చేసేలా కార్యాచరణ ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. గురువారం ఉదయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిరభ్ కుమార్ ప్రసాద్ అమరావతి నుంచి జిల్లా కలెక్టరులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి కలెక్టరు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వికసిత భారత్ నేపథ్యంలో రాష్ట్రంలో స్వర్ణ ఆంధ్రా ఏ2047 లక్ష్య సాధన కోసం మండల స్థాయి ప్రణాళికలు సెప్టెంబరు నెలాఖరుకి అందజేయాల్సి ఉంటుం దన్నారు. అదే క్రమంలో జిల్లా స్థాయి లో సమీకృతం చేసి నివేదిక అక్టోబర్ 15లోగా అందజేయాల్సి ఉంటుం దన్నారు. స్వర్ణ ఆంధ్ర ఏ2047 విజన్ పర్యవేక్షణ మరియు అమలు విధానంలో ఐదేళ్ళ దీర్ఘకాలిక వ్యూహం అమలు చేసేందుకు చొరవ చూపాలని ఆదేశించారు. ఆమేరకు రాష్ట్ర స్థాయిలో నవంబర్ ఒకటవ తేదీన రాష్ట్ర స్థాయిలో ప్రారంభించ నున్నట్లు తెలిపారు. ఆ క్రమంలో రానున్న ఐదేళ్ళ కాలంలో 2024 నుంచి 2029 వరకూ ఒక విజన్ తో కూడిన నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

విశాలాంధ్ర-దేవరపల్లి: ఆటపాటలతో కూడిన చదువులు జీవితంలో ఉన్నత స్థితికి తీసుకు వెళు తుందని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. దేవరపల్లి మండలం దుద్దుకూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో గోపాలపురం నియోజకవర్గం స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ 14 అండర్ 17 కోకో కబడి వాలీబాల్ క్రీడలను ఆయన ప్రారంభించారు. హెచ్ఎం స్వర్ణకు మారి అధ్యక్షతన జరిగిన సమావే శంలో ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు మాట్లాడుతూ క్రమశిక్షణతో క్రీడలను ఆడితే మంచి విజయాలు సాధించవ చ్చునని ఆయన తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఆరోగ్యానికి దృఢత్వానికి తోడ్పడు తాయి అన్నారు. గోపాలపురం నియోజక వర్గం నుండి ఇతర ప్రాంతాలకి ఆటల పోటీలకు వెళ్లే క్రీడవిద్యార్థు లకు ఖర్చులు తానే భరిస్తానని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు క్రీడవిద్యార్థులకు హామీ ఇచ్చా రు. అంతర్జాతీయ స్థాయిలో గోపా పురం నియోజకవర్గంలో నాలుగు గేమ్స్ ఆడటానికి గోపాల పురం నియోజక వర్గంలో నాలుగు ప్రాంతా లు ఎంపిక చేసి అంతర్జాతీయ క్రీడల పోటీలో లో వెళ్లడానికి సహకరిస్తానని తెలిపారు. అలాగే దుదుకూరు హై స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తామ న్నారు. రామన్నపాలెం హై స్కూల్ హెచ్ఎం పిడి రవీంద్ర ను ఉద్దేశించి మాట్లాడుతూ గోపాలపురం నియోజ కవర్గం క్రీడాకారులుబాధ్యత తీసుకో వాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ కేవీపీ దుర్గారావు, జడ్పిటిసి పొట్టి స్వర్ణలత, వైస్ ఎంపీపీ సాది సుబ్బారావు దేవరపల్లి మండల దేశం అధ్యక్షుడు ఆంద్రు అనిల్, ఎంఈఓ తిరుమల దాసు, హెచ్ఎం స్వర్ణకుమారి, సర్పం చ్ బొంత నాగమణి, టీడీపీ నేతలు కంటిపూడి సుబ్బారావు, ముళ్ళపూడి దొరజి చౌదరి, ఎంపీటీసీ ఎన్ చంద్ర,విద్య కమిటీ చైర్మన్ రామ తులసి జనసేన నాయకులుసంభా శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు.

శశి కుమార్‌ను కఠినంగా శిక్షించాలి: యామిని

విశాలాంధ్ర-ఏలూరు: ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో గురువారం సీపీఐ ఏలూరు జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఏలూరు జిల్లా కార్యదర్శి యామిని మాట్లాడుతూ ఏలూరు నగరంలో దయానంద సరస్వతి పేరుతో ఒక బాలికల వసతి గృహాన్ని నడుపుతున్నారని, ఆ వసతి గృహానికి వార్డెన్‌గా వ్యవహరిస్తున్న తన భర్త వసతి గృహానికి వస్తువు వెళుతూ బాలికలను ఫోటోగ్రఫీ నేర్పిస్తామని మాయమాటలు చెబుతూ బాలికలను నమ్మిస్తూ వివిధ ప్రాంతాలకి సెలవు దినాల్లో తీసుకొని వెళ్లి లైంగిక వేధింపులు పాల్పడ్డాడని పేర్కొన్నారు. బలవంతంగా కాళ్లు చేతులు కట్టేసి అత్యాచారానికి పాల్పడ్డాడని గత రెండు రోజుల క్రితం ఆ వసతి గృహంలో నివసిస్తున్నటువంటి బాలికలు వారు ఎదుర్కొంటున్న సమస్యలు స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసి మీడియా ముందు వివరించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు పోలీసులు అరెస్టు చేయలేదని కుంటి సాకులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. శశి కుమార్‌ను కఠినంగా శిక్షించాలని, లేదంటే ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, విద్యార్థి సంఘాలు ఐక్య పోరాటానికి శ్రీకారం చుడుతాయని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం. సాయికుమార్ మాట్లాడుతూ ఆడపిల్లలు పాఠశాలలకు వెళ్లాలన్నా, కళాశాలలకు వెళ్లాలన్నా భయాందోళనకు గురవుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏలూరు నగరంలో అనేక సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఉన్నప్పటికీ ఎందుకు ఈ దయానంద సరస్వతి ఆశ్రమంలో విద్యార్థినీలు దాదాపు 60 మంది వరకు నివసిస్తున్నారని, ప్రభుత్వం వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పించడంలో విఫలం చెందినట్లుగా రుజువు అవుతుందని విమర్శించారు. విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం. సాధిక్, స్త్రీ విముక్తి ఘటన జిల్లా నాయకురాలు టి.చిన్ని, పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి ఎస్. మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర -కొవ్వూరు : పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వలన బలంగా ఆరోగ్యవంతంగా జీవించగలమని ఐసిడిఎస్ సిడిపిఓ మమ్మీ అన్నారు పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా గురువారం కొవ్వూరు పట్టణంలోని సంస్కృత పాఠశాల నందు ఎనిమిది తొమ్మిది తరగతుల బాలికలకు పోషక ఆహారాలపై క్విజ్ కార్యక్రమాన్ని గవర్నమెంట్ హై స్కూల్ నందు అవగాహన ర్యాలీ నిర్వహించారు. సిడిపిఓ మమ్మీ మాట్లాడుతూ నేటి బాలికలు రోడ్లపై లభించే జంక్ ఫుడ్ లకు అలవాటు పడి అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. బాలికలు జంక్ ఫుడ్ లకు దూరంగా ఉండి పౌష్టిక ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు అంగన్వాడీ ప్రాజెక్టు సూపర్వైజర్లు విజయలక్ష్మి, ఉదయభాను, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బాణసంచా తయారీదారులు జాగ్రత్తలు తప్పనిసరి

విశాలాంధ్ర - గండేపల్లి : బాణాసంచా మందు గుండు సామాగ్రి తయారు చేసేవారు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవా లని గండేపల్లి ఎస్సై శివ నాగబాబు అన్నారు. గురువారం గండేపల్లి మండల తహసీల్దారు శ్రీనివాస్, జాయింట్ యాక్షన్ టీం, ఎస్సై శివ నాగబాబు, జగ్గంపేట ఫైర్ ఆఫీసర్లు గండేపల్లి గ్రామంలో బాణసంచా తయారీ కేంద్రంను పరిశీలించారు. జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని వారు అన్నారు.

స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలంలో గోపవరం గ్రామం సర్పంచ్ కుంచె బుల్లియ్య అధ్యక్షత నందు స్వచ్చత హి సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అనేక టార్గెట్ ఏరియాలలో ఓడిఎఫ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. జెడ్పిహెచ్ఎస్ గోపవరం పాఠశాల పిల్లల ద్వారా స్వచ్ఛ భారత్ లోగో ప్రదర్శించి పరిశుభ్రత కోసం అవగాహన కల్పించి మరియు స్వచత ర్యాలీలు మానవ హారాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ కుంచె బుల్లియ్య, వార్డు మెంబర్లు, టీడీపీ మరియు జనసేన నాయకులు పాల్గొని శ్రమదానం చేశారు. పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయం సిబ్బంది, హెల్త్ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, జడ్పీహెచ్ఎస్ గోపవరం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఈ కార్యక్రమం నందు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజం మన లక్ష్యం కావాలి

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో గల ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాల ఎంఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె రవిశంకర్ తెలిపారు. ఈ స్వచ్ఛత సేవ కార్యక్రమంలో భాగంగా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ప్లాస్టిక్ రహిత క్యాంపస్ గా మన ప్రాంగణాన్ని శు భ్రపరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

పారిశుద్ధ కార్మికులకు సత్కారం

విశాలాంధ్ర - కరప : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కరప మండలం పెనుగుదురు గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలకు గుర్తింపుగా పంచాయతీ కార్యాల యంలో ఘనంగా సత్కరించడం జరిగిందని మండల జనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురలి పేర్కొన్నారు. గంట నాని బాబు, మురళి సంయుక్తంగా నిర్వహించడం జరిగిందన్నారు. పంచాయతీ కార్యదర్శి చంద్రకళ, ఏఎన్ఎం దేవి, హరినాథ్, మల్లి బాబు, శివ, రాంబాబు, భవాని పాల్గొన్నారు.